జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 12 సంచిక 212 విశాఖపట్నం సోమవారం 19 ఏప్రిల్ 2021 8 పేజీలు వెల : 5.00



మాస్టర్ కీ TV
(అంబేద్కర్ TV) ఛానల్
బహుజన భావజాలంతో
అప్రతిహతంగా బహుజన మేధావులను సైతం అబ్బుర పరుస్తూ
తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో దూసుకుపోతున్న
MASTER KEY (AMBEDKAR TV) CHANNEL కు
మార్కెటింగ్ మేనేజర్ కావలెను
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తిగలవారు
ఈ క్రింది నెంబర్లల్లో సంప్రదించగలరు:
6300015804, 8886911944


# కరోనా నేపధ్యంలో కీలక ఆదేశాలు జారీ చేసిన జగన్

అమరావతి, ఏప్రిల్ 18, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా వ్యాప్తి నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కీలక ఆదేశాలు జారీ చేశారు. తొలి విడత టీకాను వేయించుకున్న 5 లక్షల మందికి పైగా ఆరోగ్య కార్యకర్తలకు మలిదశ వ్యాక్సిన్ అందించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్ర అధికార యంత్రాంగం వ్యాక్సినేషన్ కోసం పూర్తి స్థాయిలో సిద్ధమయ్యిందన్నారు. అలాగే వ్యాక్సినేషన్ ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పర్యవేక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ నెల 19 వ తేదీ నుంచి ఈ యాప్ అందుబాటులోకి రానుందని, వ్యాక్సినేషన్ ప్రక్రియను సమర్ధవంతంగా పర్యవేక్షించేందుకు యాప్ ఉపయోగపడుతుందని చెప్పారు. వైద్యాధికారులందరూ లబ్దిదారుల వివరాలను ఎప్పటికప్పుడు ఈ యాప్‌లో పొందుపర్చాలన్నారు. ఇందుకోసం ప్రతి వైద్యాధికారికి యూజర్ నేమ్, పాస్‌వర్డ్ లను వైద్య ఆరోగ్యశాఖ ఇచ్చిందన్నారు. ఈ యాప్‌లో లాగిన్ అయ్యే ప్రతి వైద్యాధికారికి ఇంకా వ్యాక్సినేషన్ పొందని వారి వివరాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అలాగే, ఈ యాప్‌లో లబ్ధిదారుల వివరాలు, వారి రిజిస్ట్రేషన్ ఐడీ, మొబైల్ నెంబర్, పేరుతో సహా ఉంటాయని, అధికారులు వాటిని పరిశీలించవచ్చన్నారు. నిర్ణీత టైమ్ స్లాట్లకు సంబంధించిన సమాచారాన్ని ఇప్పటికే ప్రతి ఫ్రంట్ లైన్, హెల్త్ వర్కర్ల మొబైల్‌లకు పంపించారు. తమకు నిర్దేశించిన వ్యాక్సినేషన్ ప్రక్రియను ఈనెల 20వ తేదీ కల్లా పూర్తి చేయాలని ఫ్రంట్ లైన్, హెల్త్ కేర్ వర్కర్లకు సూచించారు. కరోనా మహమ్మారితో పోరాడుతున్న ఫ్రంట్ లైన్ వర్కర్ల భద్రతకు ప్రభుత్వం అన్నిచర్యలూ తీసుకుంటుందని చెప్పుకొచ్చారు.





## ఏబీవీకి కౌంటర్ ఇచ్చిన ఏపీ పోలీస్

అమరావతి,ఏప్రిల్ 18, ప్రజాపాలన ప్రతినిధి: డీజీపీ, ఇతర పోలీసు అధికారులు, వివేకా హత్య విషయంలో ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు రాసిన లేఖ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ లేఖపై తాజాగా పోలీస్ శాఖ స్పందించింది. ఈమేరకు లేఖ విడుదల చేసింది. వివేకా హత్య కేసులో ఆధారాల్లేకున్నా.. జగన్ కుటుంబ సభ్యులు, బంధువులను అరెస్ట్ చేయాలని ఏబీ ఒత్తిడి చేశారంటూ తీవ్ర అభియోగాలు మోపింది. కృత్రిమ డాక్యుమెంట్ల సృష్టి అంటూ డీజీపీపై ఏబీ నిరాధార ఆరోపణలు చేశారని కౌంటర్ ఇచ్చారు. నాడు వైఎస్ వివేకా హత్య దర్యాప్తు అంతా ఏబీ వెంకటేశ్వరరావు కనుసన్నల్లోనే జరిగిందని, ఏబీవీ ఇచ్చిన సమాచారంతోనే నాడు చంద్రబాబు ప్రతి రోజూ మీడియాతో మాట్లాడేవారన్నారు. "తన వద్దనున్న కీలక సమాచారాన్ని నాడే ఏబీ వెంకటేశ్వరరావు సిట్‌కు ఎందుకు అందివ్వలేదన్నారు? దర్యాప్తు విషయాన్ని పక్కన పెట్టి జగన్ కుటుంబ సభ్యులను, బంధువులను అరెస్టు చేయాలని ఒత్తిడి తెచ్చారా..? లేదా..? నాడు దర్యాప్తు అధికారి రాహూల్ దేవ్ శర్మపై ఏబీవీ ఒత్తిడి తెచ్చిన మాట వాస్తవం కాదా..? రాహూల్ దేవ్ శర్మ నిబద్ధతగల అధికారి కాబట్టి ఏబీవీ ఒత్తిళ్లకు తలొగ్గలేదు. వివేకా హత్య కేసు విషయంలో తన వద్దనున్న దర్యాప్తు సమాచారాన్ని ఏబీవీ అందివ్వకపోవడం తప్పు కాదా..?కమిషనరాఫ్ ఎంక్వైరీస్ విచారణ వివరాలను మీడియాలో బయట పెట్టడం సమంజసం కాదు. కృత్రిమ డాక్యుమెంట్లు సృష్టించారన్న ఏబీ ఆరోపణలు నిరాధారమైనవి. సహచర అధికారులపై ఏబీ ఆరోపణలు గుప్పించడం సరికాదు. సర్వీస్ రూల్సుకు విరుద్ధంగా ఏబీవీ వ్యవహరించారు. డీజీ హోదాలో ఉన్న ఏబీవీ ఈ తరహాలో వ్యవహరించడం సరికాదు" అని లేఖలో టెక్నికల్ డీఐజీ పాల్ రాజు పేర్కొన్నారు.

## వ్యాక్సినేషన్ ఇలా చేయండి.. మోదీకి మన్మోహన్ లేఖ



న్యూఢిల్లీ,ఏప్రిల్ 18, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా వ్యాక్సినేషన్ ప్రక్రియపై పలు సూచనలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్. మరింత మంది లబ్ధిదారులకు వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తేవాలని కోరారు. మహమ్మారిని నియంత్రించడంలో వ్యాక్సిన్‌ను సాధ్యమైనంత ఎక్కువ మందికి ఇవ్వడమే ముఖ్యమైన విషయం అని ఆయన సూచించారు. ఇన్ని కోట్ల మందికి వ్యాక్సిన్లు వేశామని చెప్పడం కాదు.. అసలు జనాభాలో ఎంత శాతం మందికి వేశామో చూసుకోవాలని ఆ లేఖలో మన్మోహన్ అన్నారు. వచ్చే ఆరు నెలల కోసం ఇప్పుడే వ్యాక్సిన్లకు ఆర్డర్లు ఇవ్వాలని, వాటిని రాష్ట్రాలకు పంపే ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అత్యవసర అవసరాల కోసం 10 శాతం వ్యాక్సిన్లు మాత్రమే కేంద్రం దగ్గర ఉండాలని, అసలు వ్యాక్సిన్ అవసరాలు రాష్ట్రాలకే తెలుసు కాబట్టి అందుబాటులో ఉన్న వ్యాక్సిన్లను బట్టి వాళ్లు ప్లాన్ వేసుకుంటారని మన్మోహన్ చెప్పారు. వ్యాక్సిన్లను తయారు చేస్తున్న వాళ్లకు నిధులు, రాయితీలు ఇవ్వాలని మోదీకి మన్మోహన్ సూచించారు. కొవిడ్ పరిస్థితిపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ చర్చించిన మరుసటి రోజే మోదీకి ఆయన లేఖ రాశారు. శనివారం నాటికి దేశంలో 12.2 కోట్ల వ్యాక్సిన్ డోసులను ఇచ్చినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే.



## ఏపీలో కొత్తగా 6,582 కరోనా కేసులు!

అమరావతి,ఏప్రిల్ 18, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీలో కరోనా కల్లో?లం సృష్టిస్తోంది. గడిచిన 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్‌లో 35,922 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 6,582 కరోనా పాజిటీవ్‌గా నిర్థారణ అయ్యింది. అదే విధంగా, కరోనా వలన 22 మంది మరణించారు. కాగా, గత 24 గంటల్లో ఈ మహమ్మారి బారినుండి 2,343 మంది క్షేమంగా కొలుకున్నారు. ఇప్పటి వరకు ఏపీ రాష్ట్రంలో మొత్తంగా.. 9 లక్షల 7వేల 598 మంది కరోనా నుండి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం 44,686 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఇప్పటి వరకు ఏపీలో 1,56,77,992 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈవేరకు ఏపీ రాష్ట్రవైద్యారోగ్య శాఖ ఆదివారం కరోనాపై హెల్త్ బులెటిన్‌ను విడుదల చేసింది.

## కర్నూలులో కొత్తగా 11 ప్రైవేటు కోవిడ్ ఆస్పత్రులు..

ఆదోని,,ఏప్రిల్ 18, ప్రజాపాలన ప్రతినిధి:కర్నూల్ జిల్లాలో కొత్తగా 11 ప్రైవేటు కోవిడ్ ఆసుపత్రులను సిద్ధం చేశామని డిప్యూటి సీఎం, వైద్యారోగ్యశాఖ మంత్రి ఆళ్లనాని తెలిపారు. కాగా, ఆదోని కస్తూరిభా గాంధీ స్కూల్‌లో 53 మంది విద్యార్థులకు కరోనా సోకడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, అక్కడి వైద్యారోగ్యశాఖ అధికారులను అప్రమత్తం చేయడంతో పాటు, డీఎమ్‌హెచ్‌వో అధికారితో ఫోన్‌లో మాట్లాడారు. ఆదోని గాంధీస్కూల్‌లో కరోనా పరీక్షల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి ఉపాధ్యాయులు, విద్యార్ధులకు కోవిడ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. ఒకవేళ.. కరోనా తీవ్రత అధికంగా ఉన్నవారికి ప్రత్యేక వార్డుల్లో ఉంచి చికిత్స అందించాలని ఆదేశించారు. అదేవిధంగా, కరోనాను ఎదుర్కొవడానికి ఏపీ ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.



## పరిస్థితులు దారుణంగా ఉన్నాయి: నీతి ఆయోగ్ వీసీ



న్యూఢిల్లీ,ఏప్రిల్ 18, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా సెకండ్ వేవ్ కారణంగా ప్రస్తుతం దేశంలో పరిస్థితుల చాలా దారుణంగా ఉన్నాయని అన్నారు నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ రాజీవ్ కుమార్. వినియోగదారులు, పెట్టుబడిదారుల సెంటిమెంట్ల విషయంలో మరింత అనిశ్చితి తప్పదని ఆయన అభిప్రాయపడ్డారు. తగిన సమయంలో ప్రభుత్వం మరో ఉద్దీపన ప్యాకేజీపై స్పందిస్తుందని రాజీవ్ స్పష్టం చేశారు. కరోనా వల్ల గతంలో కంటే ప్రస్తుత పరిస్థితులు మరింత క్లిష్టంగా మారిన మాట వాస్తవమేనని ఆయన అనడం గమనార్హం. అయితే 2022, మార్చి 31తో ముగిసే ఈ ఆర్థిక సంవత్సరంలో మాత్రం వృద్ధి రేటు 11 శాతంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలో కరోనా విలయ తాండవం చేస్తున్న విషయం తెలిసిందే. గత 24 గంటల్లో కేసుల సంఖ్య ఏకంగా 2.61 లక్షలను దాటింది. నిజానికి కొవిడ్‌ను పూర్తిగా లేకుండా చేసే స్థితికి ఇండియా వచ్చిందని, అయితే యూకే, ఇతర దేశాల వేరియంట్లు దేశంలోకి ప్రవేశించడంతో పరిస్థితి మారిపోయిందని రాజీవ్ కుమార్ అన్నారు. సెకండ్ వేవ్ సేవల రంగంలాంటి వాటిపై ప్రత్యక్ష ప్రభావం చూపడంతోపాటు ఆర్థిక కార్యకలాపాలపై పెద్ద ఎత్తున పరోక్ష ప్రభావం చూపే అవకాశం ఉన్నదని ఆయన చెప్పారు. ఈ రెండు ప్రభావాలను ఆర్థిక శాఖ అంచనా వేసిన తర్వాత మరో ఉద్దీపన ప్యాకేజీపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నదని తెలిపారు.


పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
ఆశయాలు
ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

1. మహిళలందరికీ అన్ని రంగాలలో జనాభా ప్రాతిపదికన 50% రిజర్వేషన్స్ కల్పించుట.
2. మీరెంత జనాభా ఉంటే మీకు అంతే రిజర్వేషన్ అనే నినాదంతో జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు చట్టపరమైన రిజర్వేషన్స్ కల్పించుట.
3 చట్టపరమైన రిజర్వేషన్స్ అమలుకు నోడల్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయుట.
4. ప్రైవేట్ రంగంలో నడిచే అన్ని సంస్థలలో రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయుట, వాటి వివరాలను సంస్థ నోటిస్ బోర్డులలో పెట్టి సమాచార హక్కు చట్టం (RTI ACT) పరిధిలో ఉంచుట.
5. కులనిర్మూలనలో భాగంగా జనాభా గణనలో "సమతాకులం" అనే పేరు మీద ఒక కొత్త కులాన్ని చేర్చి, వారికి ఆర్థిక, సామాజిక రంగాలలో ప్రాధాన్యతను ఇస్తూ, కులాంతర వివాహం చేసుకున్నవారికి ప్రాణ, ఆస్తీ, సామాజిక రక్షణ కల్పించడానికి బాధ్యత వహించడం. కులనిర్మూలన కోసం "సమతా కులమే" ఏకైక కులంగా ఉంచుట.
6. నిరుద్యోగ నిర్మూలన కొరకు 7వ తరగతి నుండి పిజి చేసిన ప్రతి నిరుద్యోగులకు వారికి ఇష్టమైన ఉద్యోగ, వ్యాపార రంగాలలో స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అవకాశాలను కల్పించుట.
7. అన్ని ప్రభుత్వ పాఠశాలలను, రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చి, అందరికి ఉచిత నిర్బంధ విద్యను అందించుట.
8 రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను ముందుగానే ప్రకటిస్తూ, విపత్కర పరిస్థితుల్లో కౌలు రైతు / రైతుకు నష్టపరిహారం చెల్లించుట.
9. భూమి లేని రైతులందరికి నాలుగు ఎకరాల భూమి ఇచ్చుట
10 భారతదేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రతిపౌరుడిని భాగస్వామిగా చేస్తూ దేశం వదిలి పారిపోని బహుజనులకు వారి వ్యాపార వ్యవసాయ రంగాలకు గాను రూ. 2,00,000/- (అక్షరాలా రెండు లక్షల రూపాయలను) హామి లేని ఋణాన్ని కేవలం ఆధార్ కార్డు ఆధారంగానే ఇచ్చి, చెల్లింపులనంతరం రెట్టింపు ఋణాలిచ్చి ప్రోత్సాహించుట.
11. రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి చిరు ఉద్యోగి వరకు అందరూ విధిగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే చికిత్స చేయించుకొనుట.
12. ప్రతి పూరిగుడిసెను విశాలమైన వీధులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పక్కా గృహాలను నిర్మించుట.
13. అన్ని సమస్యలకు మూలకారణం అయిన "మద్యపానాన్ని" పూర్తిగా నిషేధించుట.
14. మతం మారినా కులం మరాదు కాబట్టి రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను ఎస్సీలకు వర్తింపచేయుట.
15. కార్మికులకు, కర్షకులకు, వలస కూలీలకు, వ్యవసాయ కూలీలకు, రూ. 50,00,000/- విధిగా జీవిత భీమాను కల్పించుట.
16. కుటీర పరిశ్రమలను పెట్టాలనే ఆసక్తివున్నవారికి మౌలిక వసతులు కల్పించి, వాటిని అద్దెకిచ్చి వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుట.
17. భూమిలేని ముస్లింలకు, క్రిష్టియన్‌లకు మరియు హిందువులకు ఆయా సంస్థల ఆధీనంలో గల భూములను పంచుట.
18. దేవాదాయ భూములను, భూమిలేని పేద రైతులకు కౌలుకు ఇచ్చుట.
19. రాష్ట్ర పోలీస్ వ్యవస్థను ఒక ప్రత్యేక సంస్థగా రూపొందించుట.
20. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి నమోదైన ప్రతి ఒక ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా కు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా ప్రపోర్షనేట్‌గా ప్రభుత్వ అడ్వర్టైజ్‌మెంట్స్‌ను ఇచ్చి ప్రోత్సాహించుట.
21. రాజకీయ, వ్యాపార, ఉద్యోగ రంగాలలో లంచం ఇచ్చే అవినీతి పరులను పాము కంటే విషపూరితమైన వ్యక్తిగా భావించుట.
22. ఎన్నికల్లో డబ్బులు పంచే వ్యక్తులను, ఆయా కుటుంబాలను ఎన్నికల్లో పోటి చేయకుండా, పోటీకి అనర్హులుగా ప్రకటించుట. రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేయుట.

ఆంధ్రప్రదేశ్ | ఆసక్తి ఉన్నవారు సంప్రదించగలరు | తెలంగాణ

డా॥ ప్రత్యూష సుబ్బారావు కన్వీనర్, 9030644440
డా॥ పి. పరమ శివన్, 9440077239
సమ్మి అప్పారావు 9440137451
అమిరిశెట్టి శ్రీధర్ 9491664469
దేవి 9394668555
యం. కమలాకర్ రావు, 9393921011
సొంటి నాగరాజు, 9959488555
కె. హనుమంత్‌రావు ముదిరాజ్ 9392004473
అనుశ్చచంద్ర ప్రసాద్ 7989747376

మల్లెల రామనాథం, 9346939481
అరెపల్లి రాజేందర్, 9440918371
డా॥ గుండు కిష్టయ్య ముదిరాజ్, 9948335870
నాగుల శ్రీనివాస్ యాదవ్, 9849170810
లాల్ కృష్ణ ప్రసాద్,
రమ్య కురుమ,
ఉప్పు సత్యనారాయణ, 8688300704
డి. గోవర్ధన్, 9963300551

Central Working Committee Members :
జె.బి. రాజు బహుజన IIS-vrs
నిశాంత్ బహుజన
డా॥ గూడూరు సీతామహాలక్ష్మీ 8008840506
గుంజి నరసింహా రావు 7995914086
దూలపల్లి వాణి 8019033885
నేషనల్ కన్వీనర్ డా॥ కె. శివభాగ్యారావు బహుజన IRS-vrs
జై భీమ్... జై పూలే... జై భారత్

# కరోనా వైరస్ కంటే ప్రమాదకరంగా విస్తరిస్తున్న లవ్ జిహాద్

## బిజెపి పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టి



నరసరావుపేట.ఏప్రిల్ 18, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట అధ్యక్షుడు రంగిశెట్టి రామ కృష్ణ అన్నారు. ఆదివారం మల్లమ్మ సెంటర్లోని భారతీయ జనతాపార్టీ పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు మాట్లాడుతూగత కొన్ని నెలలుగా నరరావుపేట పట్టణంలో అనేక లవ్ జిహాద్ సంఘటన లు చోటుచేసుకోవట%శీ% పట్ల ఆడపిల్లల తల్లితండ్రులు తీవ్ర భయాందోళన కు గురి అవుతున్నారని అన్నారు. ఈ లవ్ జిహాద్ వలన ఎంతోమంది ఆడపిల్లల జీవితాలు ఛిద్రం అయ్యాయని,వారి కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యా యని,వీరి గుంపు బలం,రాజకీయ పలుకుబడి వలన వారు నిస్సహాయులై కొన్ని ఘటనలు ఆత్మహత్యలకు దారితీసాయని కాబట్టి ఈ లవ్ జీహాదీల పట్ల ఆడపిల్లల తల్లితండ్రులు జాగురతతో వ్యవహరించాల్సి ఉందని తెలిపారు. ముఖ్యంగా మధ్యతరగతి, వ్యాపారస్తుల ఆడ పిల్లలే లక్ష్యంగా ఈ లవ్ జిహాద్ కొనసాగుతున్నదని, ఈ లవ్ జిహాదీలకు, వీరిని ప్రోత్సహిస్తున్న వ్యక్తులకు కొన్ని వేర్పాటువాద సంస్థలు మరియు దసవాదులు భారీ ఎత్తున నిధులు సమకూర్చి ఈ లవ్ జిహాద్ ద్వారా మత మార్పిడులకు పాల్పడుతున్నారని అన్నారు. భారతదేశాన్ని అస్థిరపరిచే ఇటువంటి లవ్ జిహాద్ లపై,మత మార్పిడులపై భారతీయ జనతాపార్టీ దేశవ్యాప్తంగా ఎప్పటినుంచో పోరాడుతున్నదని, బాధిత కుటుంబాలకు భారతీయ జనతాపార్టీ అండగా ఉంటుందని, నరసరావుపేట పట్టణంలో కూడా భారతీయ జనతాపార్టీ బాధిత కుటుంబాలకు అండగావుంటూ ధార్మిక సంస్థలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు,లతో కలసి ఈ లవ్ జిహాద్ వైరస్ పై ఆడపిల్లల ను చైతన్యపరిచి ఇటువంటి సంఘ విద్రోహ శక్తుల ఆట కట్టించే విధంగా కార్యాచరణ ను రూపొందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కాకుమాను కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు కామినేని హనుమంతరావు,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిరుమామిళ్ల ఆదినారాయణ, పట్టణ ఉపాధ్యక్షులు చిలకల రత్తయ్య, తవ్వా మల్లికార్జున్,పట్టణ కార్యదర్శిలు పెనుగొండ హనుమంతరావు, శిఖినం అనిల్ ప్రభుదాస్, యువమోర్చా దారా గుప్తా, పేర్ల శివరామకృష్ణ, నత్తెనపల్లి శ్రీనివాస్ మరియు ప్రధాన కార్యదర్శి తాడువాయి సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో కేసులు పరిష్కరించాలి:చౌడేశ్వరి

వేటపాలెం, ఏప్రిల్ 17, ప్రజాపాలన ప్రతినిధి: పెరుగుతున్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలనీ ఓఎస్డి చౌడేశ్వరి పేర్కొన్నారు. శనివారం స్థానిక బైపాస్ రోడ్ లోని శారదా కాలనీ వద్ద రోడ్డు ప్రమాదాలపై నిర్వహించిన డెమో కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రోడ్ ప్రమాదాలు సంభవించినప్పుడు ఏ విధంగా స్పందించాలో పోలీస్ సిబ్బందికి తెలియచేశారు. ఈ సందర్భంగా చౌడేశ్వరి మాట్లాడుతూ రోడ్ ప్రమాదాల నియంత్రణకు, క్షతగాత్రులను తరలించడానికి, అలగే మెంటార్ మెంటి అనే గురు శిష్యుల బంధాన్ని హెడ్ కానిస్టేబుల్, పోలీస్ సిబ్బందిలో ఏర్పరచి ప్రతి 15 రోజులకు ఆధునిక సాంకేతిక మెళకువలు నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అవగాహనా కల్పించడానికి ప్రతి సర్కిల్ కు ఒక సీనియర్ ఆఫీసర్ ను కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈ రోజు వేటపాలెంలో డెమో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం ఎస్ ఐ కె కమలాకర్, పోలీస్ సిబ్బంది, 108 సిబ్బంది పాల్గొన్నారు.



## "అగ్నిమాపక వారోత్సవాలలో"" కోన నిఖిల్

బాపట్ల, ఏప్రిల్ 18, ప్రజాపాలన ప్రతినిధి:అగ్నిమాపక వారోత్సవాలలో బాగంగా అగ్నిమాపక అధికారులు మరియు సిబ్బంది నేడు కోన పెట్రోల్ స్టేషన్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉప సభాపతి కోన రఘుపతి కుమారుడు కోన నిఖిల్ పాల్గొన్నారు. అనుకొనిరీతిగా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఏవిధంగా ప్రమాదం నుండి బయటపడలో తగు సూచనలు మెలుకువలు అగ్నిమాపక అధికారులు మరియు సిబ్బంది కోన పెట్రోల్ స్టేషన్ సిబ్బందికి తెలియజేసారు.

## కోట సాంబయ్యకు ఎమ్మెల్యే ఏలూరి ఘన నివాళి




చీరాల, ఏప్రిల్ 18, ప్రజాపాలన ప్రతినిధి:చీరాలకు చెందిన తెదేపా సీనియర్ నాయకులు కోటా (సాంబశివరావు) సాంబయ్య పార్థివదేహానికి తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నివాళు లర్పించారు. ఆదివారం చీరాలలోని సాంబయ్య నివాసంలో పార్థివ దేహానికి పూలమాలలు వేశారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సాంబయ్య పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. సాంబయ్య తెలుగుదేశంపార్టీకి చేసిన సేవలను ఎమ్మెల్యే ఏలూరి కొనియాడారు. ఆయన మరణం చాలా బాధాకరమని ఆయన మరణం కుటుంబ సభ్యులకు,పార్టీకి తీరనిలోటన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం ప్రతినిత్యం పరితపించే వారిని, పార్టీ పురోభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. పార్టీ మంచి నాయకున్ని కోల్పోయిందని ఎమ్మెల్యే ఏలూరి ఆవేదన వ్యక్తం చేశారు.

## గూడూరి గ్లోరి యానెట్ కు డాక్టరేట్ ప్రదానం



బాపట్ల, ఏప్రిల్ 18, ప్రజాపాలన ప్రతినిధి: పిట్టలవానిపాలెం మండల పరిధిలోని సంగుపాలెం కోడూరుకు చెందిన గూడూరి గ్లోరి యానెట్ కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో పి. హెచ్.డి డాక్టరేట్ ను ప్రదానం చేసింది. దీనిలో భాగంగా విజయవాడలోని ఆంధ్ర లయోలా కళాశాల విశ్రాంత అధ్యాపకుడు డా. గుమ్మ సాంబశివరావు పర్యవేక్షణలో గూడూరి గ్లోరి యానెట్ "ఉద్యమ గీతాలు – దళిత అభ్యుదయం" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించి నందుకు గాను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ను ప్రధానం చేసింది ఈ పరిశోధన విభాగం సమన్వయకర్త ఆచార్య ఉదయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారని గూడూరి గ్లోరి యానెట్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా పి. హెచ్.డి డాక్టరేట్ ను అందుకున్న గూడూరి గ్లోరి యానెట్ ను కస్తూరి బాయ్ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఫర్ ఉమెన్ బాపట్ల కరస్పాండెంట్ చెన్నకేశవ రావు, అద్దంకి రెడ్డి, సహా అధ్యాపకులు, పలువురు అభినందించారు.

## కోవిడ్ -19 తో బయటికి రాని మండల ప్రజలు



బెల్లంకొండ:(ప్రజా పాలన) మండల కేంద్రంలోనీ ప్రధాన సెంటర్ ఎప్పుడు ప్రజలతో రద్దీగా ఉండేది గత వారం రోజుల నుండి కరోన సెకండ్ వే జిల్లా లో అతివేగముగా విస్తరిస్తు ఉండటంతో మండల ప్రజలు స్వచ్ఛందంగా బయటికి రావడం లేదు అత్యవసర పరిస్థితుల్లో తప్ప మిగతా టైం లో బయటికి రావడం లేదు మండల అధికారులు ప్రతి సచివాలయం నందు కోవిడ్ 19 పై అవగాహన కల్పిస్తున్నారు ఒకవేళ బయటికి వచ్చేటప్పుడు ప్రతి ఒక్కరూ మాక్స్ ధరించాలని సమదూరం పాటించాలని శానిటైజర్ తో చేతులు శుభ్రంగా కడగాలని అధికారులు చెబుతున్నారు నిర్లక్ష్యమే కోవిడ్ విజృంభణకు కారణం అవుతుందని కోవిడ్ నిబంధనలను జనం పాటించకపోవడం వల్లే మళ్లీ విజృంభిస్తుందిని జనవరి ఫిబ్రవరి లో కరోన కేసులు తగ్గుముఖం పట్టాయని ఆ సమయంలో ప్రజలు కోవిడ్ మార్గదర్శకాలు నిర్లక్ష్యం చేయడంతో మహమ్మారి మళ్లీ విజృంభిస్తుందని వైద్యులు తెలుపుతున్నారు ఇకనైనానా ఆరోగ్యము-నా బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఈ నినాదంతో ఉండాలని వైద్యులు మండల ప్రజలను కోరుతున్నారు

## అధికార యంత్రాంగంలో సమన్వయం లేదూ.. ప్రజలను హెచ్చరించే నాథుడే లేడు

నాగాయలంక,ఏప్రిల్ 18, ప్రజాపాలన ప్రతినిధి:కోవిడ్ సెకండ్ వేవ్ మహాస్పీడ్ గా విస్తరిస్తున్న తరుణంలో నాగాయలంక మండలంలో పోలీస్ శాఖ మినహా మిగతా యంత్రాంగం ఏమాత్రం భాధ్యతాయుతంగా ఉన్నట్లు లేదు. వైద్యాధికారులు, మండల పరిషత్ అధికారులు, తహసీల్దార్ కార్యాలయం, పంచాయతీలు ఏఒక్కరికీ సమన్వయం లేదు. పరీక్షలలో పాజిటివ్ కేసులు బాగానే వస్తున్నాయని వారంతా జనంతో కలసి తిరుగుతునే ఉన్నారు మేమేం చేయం సంబంధించిన అధికారులు ఈసమాచారం ఎప్పటికప్పుడు ఇస్తునే ఉన్నామని వైద్యాధికారులు చెపుతున్నారు. అయితే శానిటేషన్ చర్యలలో పంచాయతీలు స్పందించడం లేదు.. అప్రమత్తం చేయాల్సిన తహశీల్దార్ ఎంపీడీవో కార్యాలయాలు ఏమాత్రం భాధ్యత పంచుకోవడంలేదు. పోలీస్ స్టేషన్ వర్గాలు మాత్రమే ఎస్ఐ నేతృత్వంలో అనేక అవగాహన చర్యలు తీసుకుంటూ హెచ్చరిస్తున్నారు. మరోపక్క వాక్సినేషన్ చేస్తున్నారో లేదో జనానికి తెలియదు. కోవిడ్ టెస్ట్ లు చేస్తున్నారా? చేస్తే ఎపుడూ ఎక్కడ చేస్తున్నారో ప్రజలకు తెలియచెప్పే యంత్రాంగం పత్తా లేదు!! ఇంకో పక్క ప్రస్తుత తరుణంలో జ్వరాలు వస్తే వైడాల్ టెస్ట్ లు చేసి టైఫాయిడ్ ట్రీట్ మెంట్ లు చేస్తూ ప్రైవేటు వైద్యులు సొమ్ము చేసుకుంటున్న నేపథ్యంలో పాజిటివ్ కేసులు పెరిగి పోతున్నాయి. ఇలాంటి ప్రైవేటు వైద్య వ్యాపారాన్ని అరికట్టే పరిస్థితి యంత్రాంగం నాగాయలంకలో లేదు. పర్యవసానంగా జనం అటు ఆరోగ్యం ఇటు సొమ్ము పోగొట్టుకుని తీవ్ర నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారు. ఇప్పటికైనా అన్ని శాఖల యంత్రాంగం మేల్కొని ప్రజలకు బాసటగా ధైర్యం కల్పించాల్సిన ఆవశ్యకత గుర్తించాలని జనం కోరుకుంటున్నారు.

## అత్యవసర సమయాలలో తప్ప ఎవ్వరు బయటకు రావద్దు:సీఐ చంద్రశేఖర్




జగ్గయ్యపేట18ఏప్రిల్(ప్రజాపాలన )జగ్గయ్యపేట సర్కి ల్ లోని ప్రజలకు పోలీస్ వారి వినపం కరోనాఉద్రుతి ఎక్కువగా ఉన్నందున ప్రజలందరూ తప్పని సరిగా మాస్క్ లు పెట్టుకోవలెను, అత్యవసర సమయాలలో తప్ప ఎవ్వరు బయటకు రావద్దు, పోలీస్ వారి అను మతి లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించ రా దు, ప్రజలు గుంపులు గుంపులుగా ఉండరాదు, ఏవ యిన మీటింగ్స్ నిర్వహించాలన్న సరయిన జాగ్రతలు మరియు పోలీస్ వారి అనుమతి తప్పని సరిగా తీసు కోవాలని జగ్గయ్యపేట సీఐ చంద్రశేఖర్,యస్ఐ రా మారావు పేర్కొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మహా సుదర్శన యాగం



జగ్గయ్యపేట18ఏప్రిల్(ప్రజాపాలన)పట్టణంలోని రుక్మి ణీ సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి వారి ఆలయంలో భక్తిశ్రద్ధలతో మహా సుదర్శన యా గం నిర్వహించారు చైత్ర మాసం శుక్లపక్షం భగవత్ రామానుజుల వారి తిరు నక్షత్రం సందర్భంగా విశేష పూజలను అర్చకులు శ్రీరంగం శ్రీనివాస చారి నిర్వ హించారు తెల్లవారుజామునే గర్భాలయంలోని స్వా మి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించి భగవద్రా మానుజుల వారికి విశేష అర్చన చేసి కర్పూర హార తులు ఇచ్చారు ఆలయ ఆవరణలో గత 11 రోజులు గా వైభవోపేతంగా శ్రీ మహా సుదర్శన యాగం నిర్వహి స్తున్నారు ఈ మహా సుదర్శన హెూమము లో అల్లి ర విచంద్ ఊర్వశి దంపతులు పాల్గొన్నారు మండల రోజులపాటు నిర్వహించే ఈ సుదర్శన హెూమం ఆ గమ శాస్త్ర ప్రకారం నిర్వహిస్తున్నారు మండపారాధన కలశారాధన విశ్వక్సేన ఆరాధన పూజ పుణ్యాహవా చనం తో శ్రీ సుదర్శన మూల మంత్ర హెూమం ఆగమ శాస్త్ర ప్రకారం నిర్వహించారు వేద మంత్రాల నడుమ సుదర్శన్ పెరుమాళ్ళ ను హెూమగుండం వద్ద ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన పీఠంపై ఉంచి పూలమాలలతో అ లంకరించి హెూమ క్రతువులను చేసి అనంతరం హెూ మ బొట్టును ధరించి హెూమగుండం చుట్టూ ముమ్మా రు ప్రదర్శన నిర్వహించి గర్భాలయంలో స్వామి అ మ్మవార్లను దర్శించుకుని విశేష పూజలో పాల్గొన్నా రు.

## దేవస్థానం లోపలి భాగంలో చలువ పందిళ్లు ఏర్పాటు





పెనుగంచిప్రోలు ఏప్రిల్ 18(ప్రజాపాలన)పెనుగంచి ప్రోలు గ్రామంలోని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థా నానికి ఆదివారం కావడం వలన పోటెత్తిన భక్తులు, కోవిడ్-19 నిబంధ,ౕనలక్ౕ అనుగుణంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసిన దేవ స్థానం అధికారులు, వేసవిని దృష్టిలో ఉంచుకొని అ మ్మవారి దేవస్థానం లోపలి భాగంలో చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్న ఆలయ అధికారులు.

## సామాజిక దూరం పాటించి,కరోనా ను తరిమికొట్టాలి:ఏఎస్సైశంకర్ నాయక్

పెనుగంచిప్రోలు18ఏప్రిల్(ప్రజాపాలన)పెనుగంచిప్రోలు గ్రామంలోని పోలీస్ స్టేషన్ సెంటర్ నందు మా స్కులు ధరించాలని,సామాజిక దూరం పాటించి,కరోనా ను తరిమికొట్టాలని గ్రామ ప్రజలకు అవగాహన కలగజేసిన ఏఎస్సైశంకర్ నాయక్



## దేవస్థానం వారు భక్తులకు 80లీటర్ల మజ్జిగ పంపిణీ



పెనుగంచిప్రోలుఏప్రిల్18 (ప్రజా పాలన) పెనుగంచిప్రోలు గ్రామంలోని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు వేసవిని దృష్టిలో ఉంచుకొని దేవస్థానం వారు భక్తులకు 80లీటర్లమజ్జిగ పంపిణీ చేశారు, ఈకార్యక్రమంలో సంయుక్త కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి యన్.వి.యస్.యన్ మూర్తి,ఏఈఓ జంగం శ్రీనివాసరావు దేవస్థాన సిబ్బంది,భక్తులు పాల్గున్నా రు, ఎవరైనా భక్తులు దేవస్థానం వద్ద మజ్జిగ పంపిణీ చేయాలి అనుకునేవారు దేవస్థానం ఆఫీసు నందు సంప్రదించి,ఒక రోజుకు 80 లీటర్ల మజ్జిగకు గాను 2800/- రూపాయలు చెల్లించి దేవస్థానం రసీదు పొం దవలసిందిగా, దేవస్థానం కార్యనిర్వహణాధికారి య న్.వి.యస్.యన్ మూర్తి పేర్కొన్నారు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన
సంపాదకీయం
సోమవారం 19, ఏప్రిల్ 2021

# అధికారం-అరాచకం-ఆధిపత్యం?

ఉపఎన్నికలు జరిగినప్పుడు అధికార పార్టీకి అడ్వాంటేజ్ ఉంటుందన్నది ఎవరూ కాదనలేని విశ్లేషణ. తిరుపతి ఉప ఎన్నికలో గెలుపొందే అవకాశాలు అధికారంలో ఉన్న వైసీపీకే నూటికి నూరు శాతం ఉన్నాయని ప్రజలకు, పార్టీలకు, విశ్లేషకులకు తెలిసినదే. ఆ మేరకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కానీ, వైసీపీ నేతలు కానీ పూర్తి ధీమాతోనే ఎన్నికలు ఎదుర్కొన్నారు. కానీ గెలుస్తామని తెలిసి కూడా.. పోలింగ్ సందర్భగా వైసీపీ వ్యవహరించిన తీరు ఆ పార్టీ ఆటిట్యూడ్ అదే అని నిరూపించింది. నిజానికి ఈ ఉపఎన్నికలో 5 లక్షలకుపైగా మెజారిటీ సాధించాలని తన మంత్రులకు ఎంఎల్ఏలకు జగన్ ముందుగానే లక్ష్యాన్ని నిర్దేశించారు. ఉపఎన్నిక జరిగిన తిరుపతి లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను మంత్రులకు, ఇతర కీలక నేతలకు పంచి, నియోజకవర్గానికి 70 వేల కనీస మెజారిటీ సాధించాలని ఆదేశించినట్టు బలమైన ప్రచారం జరిగింది. తన ప్రభుత్వంపైన, పాలనపైన, తన సంక్షేమ ఫలాలపైన ఎంత నమ్మకం లేకపోతే జగన్ ఆ రకమైన భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుంటారని తేలిగ్గానే అర్థం చేసుకోవచ్చు. అయితే పోలింగ్ నాటి పరిస్థితి చూస్తే అన్నీ ప్రశ్నలే ఎదురవుతాయి. అనుకున్న మెజారిటీ రాదనో, లేక అసలు గెలుపే కష్టసాధ్యమని జగన్ భావించారా అనే అనుమానాలు కూడా కొంతమంది వ్యక్తం చేశారు. ఇలాంటి అనుమానాలకు వైసీపీ నేతలు వ్యవహరించిన తీరు, అధికార దుర్వినియోగం వంటివి బలాన్ని చేకూరుస్తున్నాయి. నిజానికి చాలా సర్వేలు చేయించుకుని, ఇంటెలిజెన్స్ నివేదికలు పదేపదే తెప్పించుకున్న జగన్‌మోహన్‌రెడ్డి అతిపెద్ద విజయంపై చాలా ధీమాగా ఉన్నారని ఆయన పార్టీ నేతలు చెబుతూ వచ్చారు. కానీ పోలింగ్ దగ్గర పడుతున్న కొద్దీ పార్టీ నేతల్లో, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లలో అనుమానం, భయం మొదలయ్యాయి. కొన్ని నియోజకవర్గాల్లో ఆశించిన మెజారిటీ రాదని, మరికొన్ని నియోజకవర్గాల్లో తెలుగుదేశం కంటే తక్కువ ఓట్లు వస్తాయనే అంచనాలు మొదలయ్యాయి. కొన్నిచోట్ల మంత్రులు వెళ్లిన ప్రచార సభలు, రోడ్‌షోలు సైతం వెలవెలబోవడం వారిలో భయాన్ని మరింత పెంచింది. దీంతో ప్రచారం ఊపందుకోవాల్సిన అవసరాన్ని గుర్తించారు. అన్న ప్రచారానికి వస్తే తప్ప గండం నుంచి బయటపడలేమని మెజారిటీ నేతలు భావించి.. అదే విషయాన్ని అధినేతకు మొరపెట్టుకున్నారు. దాని ఫలితమే మరిన్ని నిధులు పంపిస్తామని, పోలింగ్ మూడు రోజుల ముందు అంటే 14వ తేదీన తాను ప్రచారానికి వస్తున్నట్టు జగన్ నేతలకు భరోసా ఇచ్చారు. ఆ మేరకు జగన్ సభ ఎక్కడ, ఎలా జరపాలి అనేవి కూడా నిర్ణయమైపోయాయి. సరిగ్గా ఆ నిర్ణయం దగ్గర్నుంచి తిరుపతి రాజకీయం పూర్తిగా మారిపోయింది. గెలుపుపై ధీమా సడలినందువల్లే జగన్ చివరి నిమిషంలో ప్రచారానికి నిర్ణయించుకున్నారని అటు తెలుగుదేశం పార్టీతోపాటు విపక్షాలు అన్నీ సెటైర్లు వేశాయి. మీడియాలోనూ ఇలాంటి విశ్లేషణలే వచ్చాయి. మరోవైపు మెజారిటీపైన అంతగా ధీమా లేకపోవడంతో తాను ప్రచారానికి వెళ్లినా కూడా నిర్దేశించుకున్న మెజారిటీ రాకపోతే అభాసుపాలు అవుతామనే ఉద్దేశంతోనే జగన్ కరోనా సాకును చూపించి ప్రచారాన్ని రద్దు చేసుకున్నారని పార్టీ నేతలు చెప్తారు. మరోవైపు జగన్ శిబిరానికి అత్యంత సన్నిహితంగా మెలిగే వ్యక్తి నాతో పంచుకున్న విషయం తెలిస్తే ఆశ్చర్యం కలగక మానదు. అన్నీ చేసి, కోట్లాది రూపాయలు పంచి, తాను కూడా ప్రచారం చేస్తే గతంలో తాను కడప లోక్‌సభలో సాధించిన అయిదున్నర లక్షల ఓట్ల మెజారిటీ రికార్డును తిరుపతి అభ్యర్థి చెరిపేస్తారనే ఆలోచనతోనే జగన్ తన ప్రచారాన్ని నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారనేది దాని సారాంశం. తరచి చూస్తే అది నిజమే అనిపిస్తుంది. జగన్‌కు తిరుపతిలో తన అభ్యర్థి గెలవడం మాత్రమే కావాలి కానీ, తనను మించి గెలవడం నచ్చకపోవచ్చు. మరోవైపు నేతలు, అభ్యర్థి ఆదేశించినట్టు పెద్దఎత్తున నిధులు కూడా సర్దుబాటు చేయలేదని చెప్తారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలే గెలిపిస్తాయి, ఇంకా డబ్బు ఓట్ల కోసం అదనంగా పంచాల్సిన అవసరం లేదంటూ ఆ విజ్ఞప్తిని కూడా జగన్ తోసిపుచ్చారట. దీంతో నేతలు తలలు పట్టుకున్న మాట వాస్తవం. ఒకటి మాత్రం నిజం. ఓటుకు అయిదు వందల కంటే ఎక్కువగా వైసీపీ పంచలేదని నేతలు నమ్మకంగా చెప్తున్నారు. ఎన్నికల కోసం పనిచేసిన వైసీపీ నేత ఒకరు చెప్పినట్టు డబ్బు పంచడం అంటూ జరిగితే వైసీపీ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలుస్తారనేది పక్కా. కానీ అలా జరగలేదు. పోలింగ్ ఇంకో రెండు మూడు రోజులు ఉందనగా పార్టీలో విశ్లేషణలు మొదలయ్యాయి. తెలుగుదేశం పార్టీ ప్రచారానికి లభించిన ఆదరణ, చంద్రబాబు, లోకేశ్‌ల ప్రచారానికి కనిపించిన ప్రజాస్పందనతోపాటు వై.ఎస్.వివేకానందరెడ్డి హత్యకు సంబంధించి ఆయన కుమార్తె సునీత మీడియా ముందుకొచ్చి ఎండగట్టడం, ఆ అంశాన్ని ప్రతిపక్షాలు అజెండాగా చేసుకోవడం, వివేకానందరెడ్డి హత్యపై ప్రమాణం చేద్దాం రమ్మంటూ లోకేశ్ విసిరిన సవాలు వంటివి వైసీపీ నాయకుల్ని ఆత్మరక్షణలోకి నెట్టేశాయి. మరోవైపు బీజేపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థిగా రత్నప్రభ బరిలో ఉన్నప్పటికీ జనసేన మద్దతుదారులు, ఓటర్లు బీజేపీ పట్ల విముఖత చూపడం కూడా వైసీపీ నేతల్లో ఆందోళన కలిగించిందనే విశ్లేషణ ఉంది. జనసేన ఓటు బీజేపీకి ట్రాన్స్‌ఫర్ అయ్యే అవకాశం లేదని మంత్రులు ఒక నిర్ధారణకు వచ్చాక, అదే విషయాన్ని అధినేతకు వివరించినట్టు చెప్తున్నారు. ఇంటెలిజెన్స్ నివేదికలు కూడా అందుకు తగ్గట్టు వచ్చాయని పార్టీ వర్గాలంటున్నాయి. దీంతో ప్రత్యామ్నాయంగా అక్రమ మార్గాలనే వైసీపీ ఎంచుకున్నట్టు కనిపిస్తోంది. పోలింగ్ జరుగుతున్నప్పుడు తిరుపతిలోనూ, మరికొన్ని ప్రాంతాల్లోనూ పెద్దఎత్తున దొంగఓట్లు వేయించేందుకు వైసీపీ నేతలు వేసిన ఎత్తుగడలు చూస్తే ఇంత బాహాటంగా అరాచకాలు చేయవచ్చు అనిపించక మానదు. పెద్ద సంఖ్యలో బస్సులు, కార్లు సమకూర్చి చిత్తూరుతోపాటు కడప, ఇతర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున పార్టీ కార్యకర్తల్ని, అద్దె ఓటర్లను తరలించిన తీరు ప్రజాస్వామ్యానికే చెంపపెట్టు. అలా తరలించిన మందీ, మార్బలంతో దొంగఓట్లు వేయించేందుకు వైసీపీ నేతలు చేసిన ఏర్పాట్లు అందరినీ నివ్వెరపోయేలా చేశాయి. సరిగ్గా ఇక్కడే వైసీపీ గ్రామ వలంటీర్ల వ్యవస్థను బ్రహ్మాండంగా వినియోగించుకుంది. వలంటీర్ల ద్వారా ఆయా గ్రామాలలో లేని, లేదా చనిపోయిన ఓటర్ల వివరాలను సేకరించింది. వారి పేర్లతో నకిలీ ఓటరు ఐడీలను తయారుచేసి ఇతర ప్రాంతాల నుంచి తరలించిన వ్యక్తులకు, మహిళలకు ఇచ్చి ఓట్లు వేయించారు. ఇక్కడొక విషయాన్ని గుర్తు చేసుకోవాలి. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె. సత్యకుమార్ పోలింగ్‌కు చాలా రోజుల ముందే రెండు లక్షల నకిలీ ఓటర్ ఐడీలను వైసీపీ సిద్ధం చేస్తోందని బలమైన ఆరోపణ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నట్లు కూడా సత్యకుమార్ ప్రకటించారు. కానీ ఒక్క తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలోనే వేల సంఖ్యలో నకిలీ ఓటరు కార్డులతో దొంగఓట్లు పడిపోయాయి. కొన్నిచోట్ల టీడీపీ కార్యకర్తలు అడ్డుకున్నా, వ్యవస్థలు సహకరించకపోవడంతో అధికార పార్టీ నేతల వ్యూహం సాఫీగా అమలైపోయింది. ఇతర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో జనం పోలింగ్ స్టేషన్‌ల సమీపంలో కనిపించినా, దొంగ ఓటర్లు క్యూలైన్లలో నిలబడినా అటు పోలీసులు కానీ, ఇటు ఎన్నికల కమిషన్ అధికారులు కానీ పట్టించుకోలేదని విపక్షాలు తీవ్రమైన ఆరోపణలు చేశాయి. ఫిర్యాదు కూడా చేశాయి. అయినా ఫలితం కనిపించలేదు. తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంపైనే వైసీపీ ప్రధానంగా దృష్టి పెట్టినట్టు అర్థమవుతుంది. 2019 ఎన్నికల్లో జనసేన అభ్యర్థికి 12 వేల ఓట్లు రావడం వల్ల టీడీపీ అభ్యర్థి స్వల్ప తేడాతో ఓడిపోయారు. ఇప్పుడు జనసేన ఓట్లు టీడీపీకి పడే అవకాశం ఉన్నందువల్ల దొంగ ఓట్లకు శతవిధాలా ప్రయత్నించినట్లు స్థానికులు చెప్తున్నారు. అన్నీ ఒక ఎత్తయితే వ్యవస్థలు పనిచేసిన తీరు మాత్రం ఏ మాత్రం ప్రజాస్వామ్యయుతంగా, రాజ్యాంగబద్ధంగా లేదు. పోలీసులు కనీసం కూడా స్పందించలేదనే విమర్శలు పోలింగ్ రోజున హోరెత్తాయి. ఇక ఎన్నికల సంఘం వైపు నుంచి కూడా అదే పరిస్థితి. ససాక్ష్యాలతో దొంగ ఓట్ల బాగోతాన్ని మీడియా ప్రసారం చేసినా, విపక్షాలు ఆధారాలు చూపించినా కనీసం స్పందన లేకపోగా, దొంగ ఓట్లు ఒక అపోహ మాత్రమే అని ఓ అధికారి కొట్టిపారేశారు. మొత్తమ్మీద తిరుపతి ఉపఎన్నిక ఒక వాస్తవాన్ని ఆవిష్కరించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఎన్నికలు జరిగినా, అది రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జరిగినా, కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జరిగినా.. జరిగేది ప్రజాస్వామ్య అపహాస్యమేననే నిష్ఠుర సత్యం నిరూపితమైంది. తిరుపతి ఉపఎన్నికను బీజేపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నందువల్ల ఈ ఎన్నికల్లో వైసీపీ ఆగడాలు సాగవని, బీజేపీ అడ్డుకుంటుందని అంతా భావించారు. కానీ అది కూడా ఒట్టి షోనే అనే విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. నకిలీ ఓటర్ ఐడీలు సిద్ధమవుతున్నాయి అని ఆధారాలతో సహా సొంత పార్టీ నాయకుడే మూడు వారాల ముందు బయటపెట్టినా, బీజేపీ రాష్ట్ర నాయకత్వం మాత్రం అసలు ఆ సంగతే తెలియనట్టు పట్టించుకోకుండా వదిలేసింది. పోలింగ్ రోజు అక్రమాలపై ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతుంటే రాష్ట్ర బీజేపీ వైపు నుంచి సీరియస్ స్పందన కనిపించలేదు. ఒకరిద్దరు తిరుపతి ప్రాంతానికి చెందిన నేతలు మాత్రమే ఈ విషయంలో వైసీపీని, ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు తప్పితే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చేయాల్సిన స్థాయిలో బీజేపీ స్పందించలేదన్నది ఆ పార్టీపై వచ్చిన మరో బలమైన విమర్శ. జనసేనకు పోటీ చేసే అవకాశం ఇవ్వకుండానే బరిలోకి దిగినప్పుడు, కనీసం ఆ స్థాయిలో పోరాట పటిమను చూపించలేకపోయింది బీజేపీ. కొన్ని పోలింగ్ బూత్‌లలో వైసీపీ, బీజేపీ ఏజెంట్లు కుమ్మక్కయి, టీడీపీ ఏజెంట్లను ఇబ్బంది పెట్టారనే ఆరోపణలు కూడా వినిపించాయి. మొత్తంగా తిరుపతి ఉపఎన్నిక జరిగిన తీరు చూస్తే జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయ ఎత్తుగడలు, ఎన్నికలకు అవసరమైన వలంటీర్ల వంటి సైన్యాన్ని ముందునుంచే సిద్ధం చేసుకుని ఎలాంటి పరిస్థితినైనా తనకు అనుకూలంగా మార్చుకునే వ్యూహరచన వంటి అంశాలు విపక్షాలకు మరోసారి కళ్లు బైర్లు కమ్మేలా చేశాయి. అయితే ప్రజాస్వామ్యం ఇలాంటి అక్రమాలను ఎంతోకాలం సహించదు అనే వాస్తవం చరిత్రలో చాలాసార్లు రుజువైంది.

## పారిశుధ్య కార్మికుడు

ఇంట్లో ఊడ్చిన చెత్తను
వీధి లోకి విసిరేసేవారిని
ఏమాత్రం కసురుకోకుండా
మూపున మోసుకెళ్ళి
మూడు చక్రాల బండి నింపుతుంటాడు
నల్లని తారు రోడ్డు ముఖానికి
తెల్లని కాగితపు మచ్చలు
కనిపించకుండా చెయ్యాలనే
తాపత్రయంలో
చీపురుతో మేకప్ వేసి
అందంగా తీర్చిదిద్దుతుంటాడు
అందరికోసం నేను అనుకుని
అడుగులు ముందుకువేసేవాడు
నిర్లక్ష్యం తన నీడను కూడా
తాకనివ్వని వాడు
విధి నిర్వహణలో అతని వస్త్రాలే
మలినమౌతాయి గానీ
మనసెప్పుడూ నిత్యనిర్మలమే
అతన్ని అందరూ హెచ్చరించే వారే గాని
సేవల్ని గుర్తించి మెచ్చుకునే వారే కరువు
అతడు అందర్నీ కావాలనుకుంటాడు కాని
అతడు మాత్రం ఎవరికీ వద్దు
అయితేనేం...శుష్క నీతులతో పని చేయించుకుని
శూన్యహస్తాలు చూపించి
వెళ్ళగొట్టే ఈ సమాజాన్ని
చూపులతో శుభ్రం చేయాలనుకుంటాడే గాని
మలినాన్ని తన దేహం మీది నుండి
దింపుకోవాలనుకోడు
స్వార్థాన్ని తన మనస్సులోకి
ఒంపుకోవాలని ఎన్నడూ కోరుకోడు.

# భద్రాచల రాముడు దశరథ తనయుడు కాడా?

మహాభక్తుడు కంచెర్ల గోపన్న (రామదాసు) నాలుగున్నర శతాబ్దాల క్రితం భద్రాచలంలో నిర్మించిన శ్రీ సీతా రామచంద్రస్వామి కోవెలలో ఇటీవల జరుగుతున్న కొన్ని పరిణామాలు భక్తులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. వీటిలో ముఖ్యమైనది కళ్యాణంలో పేరు, గోత్రం ప్రవరలు మార్చటం. ఎందుకిలా జరుగుతోంది? రాముడు భద్రుడికి దర్శనమిచ్చినప్పుడు నాలుగు చేతులతో శంఖ చక్రాలతో సీతామాతను తొడపై కూర్చోపెట్టుకొని అవతరించారు కనుక ఆయన రామనారాయణుడు, అర్చామూర్తి, దశరథ తనయుడు కాడని దేవాలయ అర్చకులు వాదిస్తున్నారు. ఆయనకు తల్లి, తండ్రి ఆయనే అంటూ విభవ వాసుదేవ శర్మ పుత్రాయ అని చెబుతున్నారు. కళ్యాణ ప్రక్రియలో గత 10 సంవత్సరాలుగా రామనారాయణ వరాయః అని , అమ్మ వారు జనకుని కూతురు కాదు అంటూ క్షీరార్ణవ శర్మ పుత్రీం సీతామహాలక్ష్మీం అని చెబుతున్నారు. శుభలేఖ మీద సీతారామ కళ్యాణమని ఉంటుంది, కానీ వివాహ ప్రక్రియలో ఎక్కడా దశరథుడి పేరు, జనకుడి పేరు వాడటం లేదు. అయితే స్వామివారు భద్రునికి దర్శనమిచ్చినప్పుడు 'నమస్తే దేవదేవేశ శంఖ చక్ర గధాధర ధనుర్బాణ ధరానంత రామచంద్ర నమోస్తుతే' అని స్తోత్రం చేశాడు అంటూ ప్రతివాదులు అర్చకుల వాదనలను తోసిపుచ్చుతున్నారు. వ్యాస భగవానుడు కూడా దీనినే ధ్రువపరుస్తూ 'శ్రీరామ వచ్చుభం సుందరం రూపమాసాద్య' అని పేర్కొన్నారు , క్షేత్ర మహాత్యంలో 'శ్రీ రామ చంద్ర ఉవాచ' అని చెప్పారు. భద్రాచల క్షేత్ర మహాత్యంలో రామ,- రామచంద్ర, - సీతారామ, - రఘోత్తమ, - రాఘవ అనే సంబోధనలు ఉన్నాయి కళ్యాణ రామ, ఓంకార రామ, రామనారాయణ, వైకుంఠరామ విశిష్ట నామాలుగా ఉన్నాయి. రామదాసు పోకల దమ్మక్క నిర్మించిన తాటాకు పాకలో మొదటిసారి స్వామివారి విగ్రహాన్ని చూసి గుడి నిర్మించారు. దానికి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయమని పేరు పెట్టారు. ఈ రోజుకీ దేవాదాయ శాఖ రికార్డులలో అలాగే ఉంది. ఆయన స్వామివారిని దశరథ తనయుడిగా భావించి దాశరథీ శతకం అంటూ నూరుకు పై బడిన పద్యాలు రాశాడు. అందులో ఆయన స్వామివారు వైకుంఠం నుంచి వచ్చిన విష్ణువేనని అని, అమ్మవారు శ్రీ రమయే సీతగా అవతరించిందని స్పష్టంగా రాశాడు. పూర్తి అవగాహన తోటే అక్కడ ఉన్న విగ్రహాన్ని దశరథ తనయుడైన రామచంద్రునిగా కొలిచాడు. రామదాసు స్వామివారిని ఇక్ష్వాకుల తిలకుడిగా, భావించి కలికితురాయి చేయించారు, జైలులో చిత్రహింసలు పెడుతుంటే బాధతో నన్ను బ్రోవమని చెప్పవే సీతమ్మ తల్లీ అని బతిమిలాడాడు. నీ తండ్రి దశరథుడు చేయించెనా, నీ మామ జనకుడు చేయించెనా, కులుకుతూ తిరిగేవు రామచంద్రా అని ప్రశ్నించాడు. చింతాకు పతకము చేయిస్తి నీకు సీతమ్మ తల్లీ అని పాడాడు. శ్రీమన్నారాయణుడు వాడే ధనస్సు పేరు శారంగము , శ్రీ రాముని విల్లు కోదండం , అలాగే అర్జునుడిది గాండీవం. 'పలుకే బంగారమాయెనా కోదండపాణీ' అంటూ రామదాసు పాడాడు. భద్రాచలం కళ్యాణ మండపం పైన ఉన్న శిల్పంలో చతుర్భుజుడైన శ్రీ రామ కళ్యాణాన్ని దశరథుడు, కౌసల్య, సుమిత్ర, కైకేయిలతో చూస్తున్నట్టు చెక్కించాడు . కళ్యాణంలో వాడటానికి చేయించిన మంగళ సూత్రానికి రామదాసు మూడు తాళిబొట్లు చేయించాడు. ఒకటి దశరథుని తరపున, ఒకటి జనకుని తరఫున, ఒకటి భక్తులందరి తరఫున అలా చేయించాడని చెబుతారు. రాముడు దశరథ తనయుడు కాకుంటే వారి పేర్ల మీద అలా ఎందుకు చేయించాడు? తన తండ్రి వచ్చాకే తన వివాహం అని దశరథుని కోసం ఆగిన సుగుణశీలి శ్రీరాముడు. రామకళ్యాణంలో దశరథుని పేరు , ప్రవరలు చెప్పకపోవడం ఎంతో దురదృష్టకరం, పాతకం. శ్రీ రాముడు పుట్టిన నవమి నాడు కళ్యాణం చేస్తూ, దీనితో ఆ రామచంద్రునికి సంబంధం లేదంటే ఏం చెయ్యాలి? ఎవరిని అడగాలి? శుభలేఖ మీద ఆహ్వానం సీతారామ కళ్యాణమని ఉంటుంది.



వివాహ ప్రక్రియలో రామనారాయణ, మహాలక్ష్మి అని తండ్రులు, ప్రవరలు మారిపోతాయి. ఎవరైనా అడిగితే వైష్ణవ దేవాలయంలో స్మార్తులకేమి పని అంటూ ఎదురు దాడి చేస్తున్నారు. పాంచరాత్ర ఆగమం కోసం జియ్యర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రింటు చేయించిన మహోత్సవవిధి పుస్తకం లోని రాముడు, సీతల ప్రవరలే వాడండి అంటే ఇక్కడి స్వామి అర్చామూర్తి, నాలుగు చేతులు శంఖచక్రాలతో ఉన్నాడు కాబట్టి దశరథుని తనయుడు కాదు కాబట్టి వాడమంటారు. పది సంవత్సరాల కిందట తీసిన వీడియోలో రామచంద్రస్వామినే వరాయ అని స్పష్టంగా ఉన్నది. కొద్దిరోజుల నుంచి నిత్యకళ్యాణంలో కూడా రామనారాయణ అనే చెబుతున్నారని తెలిసింది. అక్కడ ఉన్న అర్చామూర్తిని రాతి విగ్రహంగా భావిస్తే బాధ లేదు. కానీ అక్కడ ఉన్నది దేవదేవుడైన శ్రీ రామచంద్రమూర్తిగా భావించిన వాళ్ళకు ఇది అపచారమనిపిస్తుంది. వరదరామదాసు గారి హుకుం ఎందుకు చూడకూడదు? రాజా తూము నరసింహ దాసు ప్రకటించిన దశవిధ సేవలు, నైవేద్యాలు ఎందుకు జరపడం లేదు? ఈ సంవత్సరం కళ్యాణం ఎవరు చేస్తారో, ఎవరి బాధ్యత ఏదో ముందే ప్రకటన చేశారు? కనీసం ఈ శ్రీ రామనవమికి అయినా భద్రాచల దేవాలయంలో జరిగే కళ్యాణంలో సీతారాములకు, దశరథ జనకులకు స్థానం లభించాలని భక్తుల కోరిక. పేర్లు, గోత్రం ప్రవరలు మార్చిన వ్యవహారంలో కొన్ని ప్రశ్నలు ఉదయిస్తున్నాయి దేవాదాయ మంత్రి, ప్రభుత్వ సలహాదారు, కమిషనర్‌లకు ఎంతో మంది, ఎన్నో సార్లు విన్నవించినా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు? ముఖ్యమంత్రి దృష్టికి దీనిని ఎందుకు తీసుకువెళ్లడం లేదు? ఆయన దృష్టికి వెళితే పీఠాధిపతులతో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. రాముణ్ణి దైవంగా భావించే లక్షలాది మంది భక్తులు భద్రాద్రి రామాలయంలో జరుగుతున్న కళ్యాణ వ్యవహారంపై నినదిస్తేనైనా ముఖ్యమంత్రి దీనిపై దృష్టిపెడతారేమో!

# మాదే అసలైన ఏపీ గవర్నమెంట్ నర్సస్ అసోసియేషన్

నూతన అధ్యక్షురాలు మంజులాదేవి
సర్వసభ్య సమావేశానికి గుర్తింపు ఉంది
బహిరంగ చర్చకు వస్తే వాస్తవాలు నిరూపిస్తా



విజయవాడ, ఏప్రిల్ 18, ప్రజాపాలన ప్రతినిధి:తమదే అసలైన ఏపీ గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ అని నూతన అధ్యక్షురాలు డి మంజులాదేవి స్పష్టం చేశారు గత కమిటీ సమస్యలు పట్టించుకోక పోవడం వల్ల ప్రత్యేకంగా సర్వసభ్య సమావేశం నిర్వహించి కొత్త కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త కమిటీలో రాష్ట్ర కోశాధికారిగా ఉండటానికి శాంతమ్మ సమ్మతి తెలపటం తో ఆమెను కమిటీలో నియమించడం జరిగిందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఆమెతో మాట్లాడిన ఆడియో రికార్డింగ్ మెసేజెస్ ఉన్నాయని తెలిపారు అసోసియేషన్ కి గుర్తింపు ఉందా అని శాంతమ్మ ప్రశ్నించటాని ఆమె ఖండించారు.పనిచేసే వారిదే అసోసియేషన్ అంటాం, గత కమిటీ సమస్యలను విస్మరించడం వల్ల నర్సులు సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసుకుని కొత్త కమిటీని ఎన్నుకున్నారని తెలిపారు అసోసియేషన్ రిజిస్ట్రేషన్ వాడుకునే హక్కు తమకు ఉందని స్పష్టం చేశారు మంజుల దేవి.అలాగే పాత కమిటీ అధ్యక్షురాలు శాంతి భవాని మా సర్వసభ్య సమావేశాన్ని ,కొత్త కమిటీని ,తప్పు పట్టటం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.అసోసియేషన్ శాంతి భవాని సొంతం కాదని విమర్శించారు. సాధారణ నర్సులు అంటూ ఎవరూ ఉండరని అందరూ నర్సు లేనని పేర్కొన్నారు. సాధారణ నర్సులు అని వ్యాఖ్యానించిన శాంతి భవాని ఆ నర్సులను ఇప్పటివరకు అసోసియేషన్ లో సభ్యులుగా ఎలా పరిగణించారు అని ప్రశ్నించారు.నర్సుల సమస్యలను పరిష్కరిస్తారు అనే ప్రగాఢ విశ్వాసంతోనే ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కు అనుబంధంగా ఉంటామని తెలిపారు.ఒక అసోసియేషన్ లోని కొంతమంది వ్యక్తులు నర్సుల అసోసియేషన్ లో విభేదాలు తీసుకువచ్చారని విమర్శించారు. అందరూ ఒక్కటిగా ఉండి సమస్యలు పరిష్కరించుకునేందుకు అసోసియేషన్ కొత్త కమిటీ ఎన్నుకొన్నామన్నరు. శాంతమ్మ ,శాంతి భవాని గాని అసోసియేషన్ విషయాలపై బహిరంగ చర్చకు వస్తే సాక్షాధారాలు తో పూర్తి వాస్తవాలు నిరూపిస్తానని సవాల్ విసురుతూ పత్రిక ప్రకటన విడుదల చేశారు.


## 139 తెలంగాణ మద్యం బాటిళ్లు పట్టివేత:ఎస్ఐ రాజశేఖర్



బెల్లంకొండ: (ప్రజా పాలన) మండల పరిధిలోని మన్నె సుల్తాన్ పాలెం గ్రామ పరిధిలో బెల్లంకొండ ఎస్ఐ రాజశేఖర్ వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక ద్విచక్ర వాహనం లో ఇద్దరు వ్యక్తులు ఒక్క మూట వేసుకుని వెళుతుండగా అనుమానం వచ్చి ఆ ఇద్దరు వ్యక్తుల దగ్గర లో నున్న మూటను తనిఖీ చేయగా అందులో 139 తెలంగాణ మద్యం బాటిళ్లు ఉన్నట్లు బెల్లంకొండ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు నిందితుల పై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ షేక్ హుస్సేన్ హనుమంతు రావు ప్రసాద్ నాయక్ ధర్మ నాయక్ పాల్గొన్నారు.

## ఆర్కె.బీచ్‌లో బహిరంగ సభ

విశాఖ పట్నం ఏప్రిల్ 18 ప్రజాపాలన ప్రతినిధి: ఆర్కే బీచ్ లో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ, మరియు రైతుకూలీ సంఘం ఆంధ్రప్రదేశ్, వారి ఆధ్వర్యంలో విశాఖ స్టిల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేక రైతు కార్మిక సంఖారం భారీ బహిరంగ సభ, ఢిల్లీ లో రైతాంగా పోరాటనికి నాయకత్వ నిర్వహిస్తున్న జాతీయ నాయుకులు ఆధ్వర్యంలో సదస్సు పాల్గొన్నారు.దేశంలో బిజేపి ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు అవలంభిస్తుంది....స్టీల్ ప్లాంట్ ప్రవేటు పరం కాకుండా పోరాటాలు చెయ్యాలి.... రాకేష్ సింగ్ టికాయిత్ ....బిజేపి సర్కార్ స్టీల్ ప్లాంట్ అమ్మకాన్ని వ్యతిరేకిస్తున్నాం...బిజేపి, ఆర్ ఎస్ ఎస్ లు కలిసి ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తున్నాయి..... అశోక్ ధావలే....విశాఖ స్టీల్ , రైల్వే, ఎల్ ఐసి, బిఎస్ ఎన్ ఎల్ , ప్రవేటుపరం చేస్తున్నాయి....సంపన్న వర్గాలకు కొమ్ము కాస్తూ.... కార్మికులకు , కర్షకులకు అన్యాయం చేస్తున్నాయి....మోడి, అమిత్ షా ...అంభాని , అదానీలకు ఊడిగం చేస్తున్నాయి.....కార్మికులు, రైతులు పోరాటాలు కలికట్టుగా చెయ్యాలి....కీషాన్ .. మజ్దూర్ హక్కులను కాలరాసేందుకు కేంద్రం నాలుగు చట్టాలుగా కుదించడం అన్యాయం.....పోరాడాలి హక్కులను సాధించుకోవాలి.... బల్కన్ సింగ్ ...
పాల్గోన్న వడ్డే శోభనాదేశ్వరరావు, స్టీల్ యూనియన్ నాయకులు అయోధ్యరాం, ఆదినారాయణ, మస్తానప్ప, రామచంద్రరావు.మంత్రి రాజేశేఖర్, బి, లాలు వివిధ ట్రేడ్ యూనియన్ నాయులు ఉక్కు ఉద్యోగాలు కార్మికులు కర్షకులు బీచ్ కెరటాలు వడ్డీన ప్రజా సంఘాలు వేలాది మంది ప్రజలుతో ఎప్పుడు లేని విధంగా సముద్రను ప్రజా గొంతు నినాదాలతో జన సముద్రని నీలిమయినం తో హెూరు ఎంతించారు లోకనాధం, జగ్గునాయుడు, స్టేజ్ మీద కళాకారులూ పలురకాల ప్రదర్శలతో ప్రజలుకు ప్రభుత్వలుచేస్తున్న ముసలను కల్లుకు కట్టినట్టు ప్రజలును చైతన్య పర్చారు






## మా గోడు ఆలకించండి.... మా ఆరోగ్యాలను కాపాడండి



రొంపిచర్ల, ఏప్రిల్ 18, ప్రజాపాలన ప్రతినిధి: రొంపిచర్ల మండలం లోని విప్పర్ల గ్రామంలో హైవే రోడ్ ప్రక్కన గల శ్రీనివాస రైస్ మిల్లు ప్రక్కనే ఉన్న గృహంలో నివసిస్తున్న హుస్సేన్ అతని భార్య పిల్లలు అనారోగ్యాలతో భాధ పడుతూ హాస్పటల్స్ చుట్టూ తిరుగుతూ ఉన్న డబ్బులు అయిపోయి ఏమి చేయాలో తెలియక మీడియాని ఆశ్రయిం చారు... వివరాల్లోకి వెళితే గ్రామం లోని హైవే రోడ్ ప్రక్కనే శ్రీనివాస రైస్ మిల్ ఉంది దాని ప్రక్కనే ఉన్న గృహంలో హుస్సేన్ అతని భార్య పిల్లలతో నివసిస్తున్నాడు కొద్ది కాలంగా గృహం లోని పెద్దలకు, పిల్లలకు తరచు జ్వరాలు రావడం, తుమ్ములు, ఎలర్జి, వాంతులు వస్తుండటంతో వైద్యులను సంప్రదించగా వారు డస్ట్ ఎలర్జి వలన ఇలాంటి సమస్యలు వస్తాయి మీరు డస్ట్ కి దూరంగా ఉండండి అని చెప్పి మందులు ఇచ్చి తగిన వైద్యం అందించారని అయినా మళ్ళా మళ్ళా అవే ఇబ్బందులు వస్తుండటంతో హుస్సేన్ ఆ మిల్ యజమాని తో మా ఇంట్లోకి డస్ట్ రాకుండా వెనుక కొంచెం గోడ కట్టండి అని ఎన్ని సార్లు చెప్పిన అతను పట్టించుకోవడం లేదని, ఈ విషయం మండల అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లినా ఇప్పటి వరకు ఆ మిల్లు ఓనర్ ఏమి పట్టించుకోవడం లేదని ఇలాగైతే మేము ఊరు విడిచి పెట్టి పోవడమే అంటూ విలేఖర్ల ముందు కన్నీటి పర్వతమయ్యారు పత్రికల ద్వారా అయిన మా ఈ సమస్య ఉన్నతాధికారుల దృష్టికి వెళ్తుందని అందుకే మీడియా ని ఆశ్రయించామని ఇప్పటికైనా ఉన్నతా ధికారులు తక్షణం స్పందించి మా కుటుంబాన్ని, మా ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. ఈ విషయమై తహసీల్దార్ ను వివరణ కోరగా కొద్ది రోజుల క్రితమే మిల్ యజమాని కి మా సిబ్బంది ద్వారా విషయం తెలియపరచి ఆ గృహస్థులకు ఇబ్బంది లేకుండ గోడ కట్టమని సూశించామని ఈ సమస్య ఇలాగే కొనసాగితే నోటీసు పంపి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## దళిత, గిరిజన, బహుజన సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

విశాఖపట్నం ఏప్రిల్ 18 ప్రజాపాలన ప్రతినిధి : జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద, స్టీల్ ప్లాంట్ అమ్మకాన్ని నిలిపివేయాలని కోరుతూ దళిత, గిరిజన, బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఉదయం 10.30 గంటలకు ఎదురుగా నున్న ఏ.ఐ. టి.యు.సి జనరల్ సెక్రటరీ జి. ఓబులేసు గారు ప్రారంభించారు. ఓబులేసు గారు మాట్లాడుతూ దళితులు, కార్మికులు ఏకమై పోరాటాలు చేస్తే తప్ప ఈ ప్రైవేటీకరణ ఆపలేము అన్నారు. ఈ నిరసన సమావేశం లో పాల్గొన్న దళిత సంఘాల నాయకులకు, కార్యకర్తలకు మాజీ యూపీఎస్సీ మెంబెర్ ప్రొఫెసర్ కె.ఎస్. చలం గారు అభినందనలు తెలియజేశారు. ముఖ్య వక్తలుగా ఆంధ్రా యూనివర్సిటీ నుండి ప్రొఫెసర్ ఎం.వి.ఆర్. రాజు గారు మరియు ప్రొఫెసర్ అర్జున గారు ఎంతో ఉత్తేజపూరిత ఉపన్యాసం ఇచ్చారు. తదనంతరం డి.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జె.వి. ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలు అంటే ప్రజల ఆస్థి, వాటిని అమ్మే హక్కు ఎవరికీ లేదని, ఈ ప్రైవేటీకరణ రాజ్యాంగ మౌలిక సూత్రాలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం లకు పూర్తి వ్యతిరేకం. బి.జె.పి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ఒక్క ప్రభుత్వ రంగ సంస్థ ను కూడా స్థాపించలేదు సరిగదా ఉన్న వాటిని ప్రైవేట్ వ్యక్తులకు అమ్మివేయటం దుర్మార్గమైన ప్రయత్నం, ప్రతీ సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అధికారం లోకి వచ్చిన మోడీ ఒక్క ఉద్యోగం కూడా యువతకి కల్పించకుండా దేశం లో అత్యంత నిరుపేదలైన అంబానీ, ఆధానీ లకు లక్షల కోట్లు అప్పనంగా దోచిపెడుతూ దాన్ని దేశభక్తి అని భ్రమ కల్పిస్తున్నారు. కేంద్ర



ప్రభుత్వం చేపడుతున్న దుర్మార్గమైన ప్రైవేటీకరణ చర్యలు వెంటనే నిలుపుదల చేయాలని, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ 100 శాతం ప్రైవేటీకరణ నే కాదు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆలోచనలు వెనుక ఆర్.ఎస్.ఎస్. రహస్య ఎజెండా ఉందని, దాన్ని ఈ ప్రభుత్వం అమలు చేస్తూ బడుగు, బలహీన వర్గాలకు ఉపాధి అవకాశాలు దూరం చేసే కుటిల ప్రయత్నమేనని దాన్ని దళిత, బహుజనులంతా ప్రతిఘటించి తీరుతామని, ఎట్టి పరిస్థితుల్లో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అడ్డుకుంటామని తెలియజేసారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఈ ప్రైవేటీకరణ నిర్ణయాలను వెనక్కి తీసుకునే వరకూ ఈ ఉద్యమం కొనసాగించాలని, మరియు దళిత యువతీ, యువకులతో మే నెల మొదటి వారంలో ఒక రోజు నిరసన దీక్ష కొనసాగించాలని, దానికి అన్ని సంఘాలు యువత ని సమాయాత్తం చేయాలని తీర్మానించారు. ఈ నిరసన సమావేశం లో మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకటరావు, 51 వ వార్డ్ కార్పొరేటర్ రెయ్యి వెంకట రమణ గారు. కె.వి.పి.ఎస్ విశాఖ జిల్లా సమితి అధ్యక్షులు ఆర్.పి.రాజు గారు, డి.బి.ఎస్ రాష్ట్ర సెక్రటరీ చింతాడ సూర్యం గారు, ఏ.ఐ. డి.ఆర్.ఎఫ్. నుండి మాటూరి శ్రీనివాసరావు, మట్టా రమేష్, కోటేశ్వరరావు గార్లు, అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షులు శ్రీ ఐ. గురుమూర్తి గారు, డి.హెచ్.పి.ఎస్ విశాఖ నగర గౌరవ అధ్యక్షులు ఎస్. రాజు గారు, నగర అధ్యక్షులు శ్రీ మండే సత్యనారాయణ గారు, అంబేద్కర్ రాజకీయ చైతన్య సమితి నుండి బొడ్డు కళ్యాణరావు గారు, భీమ్ సేన కన్వీనర్ రవి సిద్దార్థ గారు, కాంగ్రెస్ పార్టీ ఎస్.సి సెల్ ఎస్. సుధాకర్ గారు, రైల్వే ఎంప్లాయిస్ ఎస్.సి, ఎస్.టి అసోసియేషన్ నాయకులు మోహన్ రావు గారు, ఎ. ఐ. టి.యు.సి నాయకులు పడాల రమణ, వామనమూర్తి గార్లు, ఆంధ్రా యూనివర్సిటీ నుండి మోహన్, ఆశా కిరణ్ గార్లు, డిక్కీ నుండి రాంజీ, జె.వి. పృథ్వి, సందీప్ గార్లు, నావల్ డాక్ యార్డ్ ఎస్.సి, ఎస్.టి అసోసియేషన్ నుండి కిరణ్ కుమార్ గారు, భీమ్ ఆర్మీ నుండి బోడపాటి శామ్యూల్ కుమార్, బ్యాంక్ ఎంప్లాయిస్ నుండి జె. సతీష్ గారు, దళిత మహిళా నాయకులు రత్నం గారు, సరస్వతి గారు, మహాత్ కాలనీ నుండి ఆర్. త్రినాథ్ మరియు జి.ఆది లక్ష్మి, జర్నలిస్ట్ సంఘం నుండి బొడ్డు రమణ గారు ఇంకా వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని సంఘాల నాయకులు, కార్యకర్తలు కు ముఖ్యంగా ఉదయం నుండి సాయంత్రం వరకు పెద్దఎత్తున నాయుకులు మహిళాల బహుజన కార్యకర్తలు పాల్గొన్నారు



## ధాన్యం అమ్ముకోవడానికి రైతుల ఇక్కట్లు

జగ్గయ్యపేట ఏప్రిల్ 18(ప్రజాపాలన)జగ్గయ్యపేట శివారు ప్రాంతం షేర్ మహమ్మద్ పేట గ్రామంలో ధా న్యం అమ్ముకోవడానికి రైతుల ఇక్కట్లు,వారు కొనుగో లు చేయరు వేరొకరికి అమ్మనివ్వరు,రైతులను చుల కన చేస్తూ ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నా ధాన్యం కొ నుగోలు వ్యాపారులు,సదరు రైతుకు న్యాయం చేయ మని చిల్లకల్లు పోలీసు వారిని ఆశ్రయించిన గ్రామ రై తు,షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన రామా రావు అనే నేను నాలుగు ఎకరాల వరి పంట వేశాను తీరా పంట చేతికి వచ్చే సరికి వాతావరణం అనుకూ లిస్తుందో లేదో అని కళ్ళం మీద ధాన్యాన్ని అమ్మ దల చాను షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన దా న్యం కొనుగోలు వ్యాపారులు సరైన రేటు పెట్టకుండా వేరొకరిని రేటు పెట్టనివ్వకుండా రైతులకు సరైన ధర ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నారు ఆరు కాలాలు పంట పండించి పంట చేతికి వచ్చిన సరైన ధర లేక పురుగుల మందే రైతుకు శరణ్యం అ య్యేలా ఉంది. దయచేసి నాకు న్యాయం చేయగల రు, అని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు

## ఉచిత మాస్కుల పంపిణీ



పొన్నూరు,ప్రజా పాలన ప్రతినిధి : పొన్నూరు పట్టణంలోని ఐలాండ్ సెంటర్, గుంటూరు బస్టాండ్ సెంటర్ , రేపల్లె బస్ స్టాండ్,తదితర సెంటర్లలో తోపుడుబండ్ల వారికి , షాపుల లోని వారికి, మాస్కులు లేని ప్రయాణికులకు వైసిపి సీనియర్ నాయకులు బొద్దులూరి రంగారావు ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా మాస్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మరో సీనియర్ నాయకుడు ఇనగంటి సుబ్బారావు మాట్లాడుతూ కరోనా సెకండ్ పేస్ ఎక్కువగా ఉండడం వల్ల ప్రతి ఒక్కరూ అన్ని వేళలా మాస్కులు ధరించి, కరోనా వైరస్ నుంచి తమ ప్రాణాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గేరా సంజీవ్, కొల్లేరు శ్రీనివాసరావు, షేక్ ఇనయతుల్లా, మాడుగుల శివయ్య, షేక్ జాఫర్ తదితరులుపాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ కాలేజీ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం మృతి



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి : పొన్నూరు మండలంలోని చింతలపూడి గ్రామంలో నెలకొన్న పేరు మోసిన కళాశాల చింతలపూడి ఇంజనీరింగ్ కళాశాలకు డైరెక్టర్ గా వ్యవహరిస్తున్న కె.వి.సుబ్రహ్మణ్యం శనివారం సాయంత్రం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతి పలువురు ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.పొన్నూరు పరిసర ప్రాంత విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో అత్యంత నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యను అందించాలన్న దృఢ సంకల్పంతో చింతలపూడి ఇంజనీరింగ్ కళాశాలను నెలకొల్పి ఎంతో మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన చింతలపూడి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ కె.వి. సుబ్రమణ్యం హఠాన్మరణ వార్త వినగానే దిగ్భ్రాంతికి గురయ్యానని పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య అన్నారు ఆయన మరణం ఎంతగానో కలిచి వేసిందన్నారు. నిష్కల్మషమైన ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. అలాగే మాజీ ఎమ్మెల్యే టీడీపీ నాయకుడు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కూడా సుబ్రహ్మణ్యం మృతి పట్ల సంతాప సానుభూతితో ఒక ప్రకటన విడుదల చేసారు.

## పొన్నూరు పట్టణ యాదవ సంఘ అధ్యక్షుడిగా కొల్లేరు



పొన్నూరు: ప్రజా పాలన ప్రతినిధి: ,స్థానిక నిడుబ్రోలు 8వ వార్డు లో గల శ్రీకృష్ణ బలరామ మందిర దేవాలయంలో శ్రీకృష్ణ బలరామ యాదవ సేవా సంఘం మరియు పొన్నూరు పట్టణ యాదవ సంఘం వారు సంయుక్తంగా పట్టణ యాదవ సంఘ నూతన కమిటీ ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా వైయస్ఆర్ సీపీ నాయకులు కొల్లేరు శ్రీనివాసరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షునిగా కొల్లేరు శ్రీనివాసరావు , వైస్ ప్రెసిడెంట్ గా మల్లె బోయిన మల్లికార్జున రావు , సెక్రటరీగా మట్టె శేషు బాబు, జాయింట్ సెక్రటరీగా రావులపల్లి వెంకటేష్ , ట్రెజరర్ గా రెడ్డి బోయిన రాఘవేంద్ర లు ఎన్నికయ్యారు. ఈ నూతన కార్యవర్గం ఈ సందర్భంగా మందిరంలో ప్రత్యేక పూజలు జరిపారు.

# నిస్వార్థ ప్రజాసేవకుడు సర్దార్ గౌతు లచ్చన్న

(నేడు సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా)



భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి. లచ్చన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో వెన్ను చూపని పోరాటం చేసిన యోధుడు. స్వాతంత్ర్యం సాధిస్తే చాలదని, పీడిత ప్రజలకు, అణగారిన వర్గాలకు నిస్వార్థంగా సేవ చెయ్యాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టి అవినీతి అక్రమాలకు దూరంగా నీతి నిజాయితీతో కేవలం ప్రజల కోసం ఉన్నతమైన ఆశయాలు, సిద్ధాంతాలు, విలువలతో నాయకత్వం వహించిన వ్యక్తి గౌతు లచ్చన్న. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ లాంటి అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళాడు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశంపంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యాడు. చిన్న రాష్ట్రాలు కావాలన్నాడు. తెలంగాణా కొరకు మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపాడు. తెలంగాణా రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశాడు. ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం పోరాడాడు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసాని లతో పనిచేశాడు. తెలుగు వారి రాజకీయ జీవనములో స్వాతంత్ర్యానికి ముందు, తరువాత ప్రభావితము చేసిన నాయకుడు లచ్చన్న. కేవలము స్కూల్ విద్యకే పరిమితమైనా, ఆచార్య గోగినేని రంగా ప్రథమ అనుచరుడుగా, తెలుగులో మంచి ఉపన్యాసకుడుగా, రాజాజి ఉపన్యాసాల అనువాదకుడిగా, చరిత్ర ముద్ర వేయించుకున్న బడుగువర్గ పోరాట జీవి లచ్చన్న.సర్దార్ గౌతు లచ్చన్న ఉత్తర కోస్తా కళింగసీమలో ఉద్దానం ప్రాంతాన, నాటి గంజాం జిల్లా, సోంపేట తాలూకాలో బారువా అనే గ్రామంలో 1909 ఆగష్టు 16 వ తేదీన ఒక సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు ఎనిమిదవ సంతానంగా పుట్టాడు. లచ్చన్న తాత, తండ్రులు గౌడ కులవృత్తే వారికి కూడుబెట్టేది. ఈతచెట్లను కోత వేసి కల్లునుత్పత్తి చేయడం, అమ్మడం చుట్టు ప్రక్క గ్రామాల్లో గల కల్లు దుకాణాలకు కల్లు సరఫరా చేయడం వారి వృత్తి. కుల వృత్తిలోకి తమ పిల్లలన్ని దించకుండా చదువులను చెప్పించాలని బారువాలో గల ప్రాథమిక పాఠశాలలో 1916లో వాళ్ళ నాన్న చిట్టయ్య చేరిపించాడు. లచ్చన్న బారువా ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి వరకు చదివి ప్రక్కనే ఉన్న మందసా రాజావారి హైస్కూల్లో తొమ్మిదవ తరగతిలో చేరాడు. అక్కడ లచ్చన్న చదువు కొనసాగలేదు. దురలవాట్లు, చెడుసహవాసాలు కొనసాగాయి. ఫలితంగా తొమ్మిదవ తరగతి తప్పాడు. శ్రీకాకుళంలో లచ్చన్నను ఉన్నత పాఠశాలలో చేర్పించారు. అక్కడ జగన్నాథం పంతులుగారి ఇంటిలో ఉండి చదువుసాగించాడు. ఆ స్కూల్లో డ్రిల్ మాష్టారు నేమాని నరసింహమూర్తి శిక్షణలో జాతీయ భావాల్ని అలవర్చుకున్నాడు. జీవన విధానంలో మార్పు, ఆలోచన ధోరణిలో మార్పు, జాతి, జాతీయత అనే ప్రాథమిక రాజకీయ పాఠాల్ని నరసింహమూర్తి వద్దనే నేర్చుకోవడం జరిగింది. లచ్చన్నకు ఆనాటికి ఇరవై ఒక్క సంవత్సరాలు. 1929-30 విద్యా సంవత్సరం స్కూల్ ఫైనల్ పరీక్షకు ఎంపికై హాజరయ్యాడు. మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపువిని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దూకాడు. 1930లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపినిచ్చాడు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపాడు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి అహుతి చేశాడు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైళ్లల్లో నలభై రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది. 1932 సంవత్సరంలో శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొంటున్న లచ్చన్నను బంధించి రాజమండ్రి జైల్లో ఐదు మాసాలు ఉంచారు. రాజకీయాలకూ, సంఘసంస్కరణలకూ సంబంధమేర్పరచి గాంధీజీ స్వాతంత్ర్యోద్యమాలు నడిపాడు. అందులోని భాగమే అంటరానితనం నిర్మూలన. అంటరానితనం మీద కత్తి ఝుళిపించాడు లచ్చన్న. అతను నడిపిన హరిజన సేవా సంఘాలు, చేపట్టిన హరిజన రక్షణ యాత్రలు ప్రజలను బాగా ప్రభావితం చేశాయి. బారువా గ్రామ వీధుల్లో యువజనులను వెంట వేసుకొని భజన గీతాలు పాడుతూ వెళుతుంటే గ్రామమంతా దద్దరిల్లుతున్నట్లు కనిపించేది. సవర్ణులలో ఆశ్చర్యం, హరిజనులలో ఆశలు రేకెత్తించేవి. రాత్రి పాఠశాలలు నిర్వహించి బడుగు వర్గాల విద్యాభివృద్ధికి అతనెంతో కృషి చేశాడు. హరిజనులకు దేవాలయాలలో ప్రవేశం కలిగించాడు. లచ్చన్న చేసిన ఆర్థిక సహాయంతో కుశాగ్రబుద్ధులైన ఎందరో హరిజన విద్యార్థులు ఉన్నత స్థానాల నలంకరించారు. ఆచార్య గోగినేని రంగాతో లచ్చన్న స్నేహం రాష్ట్ర రాజకీయాలలో ఒక నూతన శకాన్ని ఆరంభించింది. మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ గురు శిష్య సంబంధం లాంటిదే రంగా- లచ్చన్నల సంబంధం. నిడుబ్రోలులో రంగా స్థాపించిన రైతాంగ విద్యాలయంలో తొలిజట్టు విద్యార్థులలో లచ్చన్న ఒకడు. ఆ విశ్వవిద్యాలయంలో పొందిన శిక్షణ అతని భావి జీవితానికెంతో ఉపకరించింది. జమీందారీ వ్యతిరేక పోరాటానికి ఆయనను నడుము బిగించేటట్లు చేసింది. 1935లో రాష్ట్రంలో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ శాఖ ఏర్పడినప్పుడు దానికి అతను సభ్యుడుగా ఎన్నికయ్యాడు. ఆ రోజుల్లో రైతు సంఘాలు కాంగ్రెస్ పార్టీలోని అంగాలే. 1939లో త్రిపురలో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ మహాసభ, కిసాన్ సభలను ఆంధ్రలోని పలాసాలో జరపాలని తీర్మానించారు. రాహుల్ సాంకృత్యాయన్ ఈ సభలకు అధ్యక్షత వహించాడు. ఈ సభలు జయప్రదం కావడానికి ప్రధానకారకుడు లచ్చన్నే. దీనితో ఆయన పేరూ, ఆయన కార్యదీక్ష దేశమంతటా తెలిసింది. లచ్చన్న అనేక కిసాన్ ఉద్యమాలు నడిపి ఆ రోజుల్లో జమీందార్ల పక్కల్లో బల్లెంగా తయారైనాడు. స్వాతంత్ర్యోద్యమంలో చివరి పోరాటం క్విట్ ఇండియా ఉద్యమం. 1942లో జరిగిన ఈ ఉద్యమంలో పాల్గొన్న లచ్చన్నను ప్రభుత్వం అతి ప్రమాదకరమైన వ్యక్తిగా గుర్తించి, ఆయనను పట్టియిచ్చిన వారికి పదివేల రూపాయల బహుమతిని ప్రకటించింది. చివరకు ప్రభుత్వమే అతనిని బంధించి మూడేళ్ళు జైల్లో ఉంచి 1945 అక్టోబరులో విడుదల చేసింది. ఆనాటి నుంచి లచ్చన్న ఆంధ్ర అగ్రనాయకులలో ఒకరైనాడు. 1947లో లచ్చన్న ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కు రాష్ట్ర శాఖ అధ్యక్షుడయ్యాడు. 1950లో ఆచార్య గోగినేని రంగా కృషి కార్ లోక్ పార్టీని స్థాపించినప్పుడు అందులో లచ్చన్న ప్రధాన పాత్ర పోషించాడు. 1953 అక్టోబరు 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. మద్రాసు ప్రభుత్వం నుంచి ఆంధ్రులకు రావలసిన ఆస్తుల విభజనను పరిశీలించడానికై ఏర్పడిన ఆంధ్రసంఘంలో కాంగ్రెస్ నుంచి నీలం సంజీవరెడ్డి, ప్రజా పార్టీ నుంచి తెన్నేటి విశ్వనాధం, కృషి కార్ లోక్ పార్టీనుంచి లచ్చన్న సభ్యులు. ప్రకాశం పంతులు మంత్రివర్గంలోనూ, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలోనూ, లచ్చన్న మంత్రిగా పనిచేశాడు. 1961లో రాజాజీ స్వతంత్ర పార్టీ ఏర్పాటు చేశాడు. ఆ పార్టీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాఖకు సర్దార్ గౌతు లచ్చన్న అధ్యక్షుడు. 1978లో లచ్చన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అధికార ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నాడు. పబ్లిక్ అక్కౌంట్స్ ఛైర్మన్ గా ఆ రోజుల్లో పనిచేశాడు. కొంతకాలం బహుజన పార్టీలో పనిచేసిన లచ్చన్న ఆ తరువాత అన్ని రాజకీయ పార్టీలతో తెగతెంపులు చేసుకుని, పార్టీలకు అతీతంగా బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ వచ్చాడు. మన దేశంలో సర్దార్లంటే ఇద్దరే. ఒకరు సర్దార్ వల్లభభాయి పటేల్. మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న. ఒకరిది దేశస్థాయి, మరొకరిది రాష్ట్ర స్థాయి. సర్దార్ అంటే సేనాని. స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. జమీందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా ప్రజాహృదయాలలో ఆయన స్థానం చెక్కు చెదరనిది. అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 2006 ఏప్రిల్ 19 న కన్ను మూశాడు.

- వాసిలి సురేష్
9494615360

## సీనియర్ స్టాఫ్ నర్సు వర్సెస్ జూనియర్ సిస్టర్స్

### ఏరియా ఆసుపత్రి లో బయట పడుతున్న అంతర్గత ఆధిపత్య కుమ్ములాటలు




క్యాతనపల్లి, ఏప్రిల్ 18, ప్రజాపాలన ప్రతినిధి:మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా అసువత్రిలో నిరంతరం ఏదో ఒకసమస్య తెరకెక్కడం పట్ల పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత కొంత కాలంగా ఏరియా అసుపత్రిలో సీనియర్ స్టాఫ్ నర్సు, జూనియర్ సిస్టర్ల మధ్య అంతర్గత పోరు కొనసాగుతున్నట్లు ప్రచారం జోరందుకుంది. జూనియర్ సిస్టర్స్ మందమర్రి ఏరియా జిఎం కు సీనియర్ల వ్యవహారశైలి పట్ల వినతిపత్రం పట్ల ఇవ్వడం సీనియర్ల అజమాయిషికి అద్దం పదుతుంది. కోల్ బెల్ట్ ప్రాంతంలోని అన్ని డివిజన్లలో జూనియర్లకు, సీనియర్లకు సమానమైన ప్లేడేలు ఉంటే , రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో అందుకు భిన్నంగా ఉన్నట్లు పలువురు సిబ్బంది చర్చించుకుంటున్నారు. 29 మంది సీనియర్లలో 17 మందికి ప్లే డే లు రాగా, 13 మంది జూనియర్లకు 5 ప్లే డే లు మాత్రమే రావడంతో సీనియర్ల పెత్తనం తేటతెల్లం అవుతుంది. సీనియర్ల ఒత్తిడి, పనిభారంతో పలువురు జూనియర్లు బదిలీ పెట్టుకున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. తోటి మహిళా ఉద్యోగుల పట్ల కాంట్రాక్టు పద్దతిన వచ్చిన వార్డు బాయ్ లు పలువురు అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. కాంట్రాక్ట్ ఉద్యోగులు పని చేయడం మానేసి చరవాణీలో నిమగ్నమవ్వడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ స్టాఫ్ నర్స్, జూనిర్ల మధ్య వార్ కొనసాగుతూ ఉండగా, వీరి సమస్యను సమన్వయ పర్చడంలో డివైసిఎంవో ఉషారాణి విఫలమైందా? పని దినాల సమయంలో జూనిర్లు విధులు నిర్వహిస్తే ప్లే డే లు, పిఎహెచ్ డి సమయాలలో సీనియర్లు విధులు నిర్వహిస్తున్నట్లు అసుపత్రి వర్గాలు చర్చించుకుంటున్నాయి. గత అక్టోబర్ లో జియంకు జూనియర్లు తమ గోడు విన్నవించగా ఏరియా జియం సానుకూలంగా స్పందించినట్లు ఆసుపత్రి వర్గాల అభిప్రాయం. నేటికి సీనిర్, జూనియర్ సమస్య పరిష్కారం కాకపోవడం కొసమెరుపు.

తప్పుడు సమాచారం ఇస్తున్న ఆ ఇద్దరు :

ఇద్దరు సీనియర్లు అనుపత్రి అధికారులకు తప్పుడు సమాచారం ఇన్తూ తమ అజమాయిషీ కొనసాగించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఆ ఇద్దరు వారికి నచ్చిన వారిని వార్డుల వారీగా ఇన్చార్జిలుగా ఏర్పాటు చేయడం జూనియర్లకు తక్కువ ప్లేడేలు, సీనియర్లకు ఎక్కువ ప్లే డే లు వచ్చే విధంగా రూపకల్పన చేయడంలో చాతుర్యాన్ని ప్రదర్శిస్తున్నట్లు ప్రచారం. ఓ నర్సు సంవత్సరంలో 292 మస్టర్లు చేయాల్సి ఉండగా 316 మస్టర్లు హాజరుకావడం అనువత్రి అధికారుల భాద్యతరాహిత్యానికి అద్దం పడుతుంది. సంబంధిత రికార్డులు తనిఖీ చేయాల్సిన ఏటిబి సెల్ నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. ఏటిబి సెల్ మేలుకొని ఆ విషయాన్ని తెరపైకి తెస్తారా? తెరచాటు మంతనాలతో ముగిస్తారా? అన్నది. వేసిచూద్దాం.

## బోర్ వెల్ ను ప్రారంభించిన ఎంపీపీ మల్లికార్జున్



ఆసిఫాబాద్ జిల్లా , మార్చ్18 ,ప్రజాపాలన :మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పార్వతి గుడా గ్రామంలో ఆదివారం ఎంపీపీ అరిగేలా మల్లికార్జున్ మంచినీటి బోర్వెల్ ను ప్రారంభించారు. గతనెల మార్చిలో ఆ గ్రామంలో పర్యటించి నప్పుడు అక్కడి ప్రజలు మంచినీటితో చాలా ఇబ్బందులు పడుతున్నామని ఎంపీపీ కి తెలిపారు. వెంటనే ఎంపీపీ స్పందించి వారి నిధులతో పార్వతి గూడ గ్రామం లో గ్రామస్తుల కోరికమేరకు బోర్ వెల్ ను ఏర్పాటు చేశారు. వీరి వెంట సింగిల్విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, ఎంపీటీసీ లింగు, గ్రామస్తులు ఉన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ మెమోరియల్ లో ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేసిన మంత్రి







బాలపూర్:(ప్రతినిధి) ప్రజా పాలన : ఇబ్రమ్ మైసయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, మైసయ్య పేరు మీద మంచి మంచి కార్యక్రమాలు ఎన్నో చేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్పొరేషన్ మేయర్ చిగురుంత పారిజాత నరసింహారెడ్డి పేర్కొన్నారు. బాలాపూర్ మండలం బడంగ్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో కె ఎల్ ఆర్ గ్రౌండ్స్ నందు ఇబ్రామ్ మైసయ్యా స్మర్కర్థం నిర్వహించిన బాలాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా చివరి ఫైనల్ మ్యాచ్ గెలుపొందిన విన్నర్ బుల్స్ టిం కు, రన్నర్ అప్స్ గా నిలిచిన తండర్స్ జట్టులకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి. సబితా ఇంద్రా రెడ్డి, బడంగ్ పెట్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రామ్ శేఖర్, మైసయ్యా కుటుంబ సభ్యులు, కార్పొరేషన్ కార్పొరేటర్లు ల చేతుల మీదగా ప్రైజ్ తో పాటు మనీ ట్రోఫీలు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...... ఇబ్రామ్ మైసయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, తన పేరు మీద ఇలాంటి మంచి కార్యక్రమాలు ఎన్నో జరపాలని అన్నారు. క్రీడా ఆటల వల్ల యువకులు బలిష్టంగా ఉంట్టా సమాజంలో ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, ఎర్ర మహేశ్వరి జైహింద్, సూర్ణగంటి అర్జున్, రామిడి రామ్ రెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి, ముత్యాల లలిత కృష్ణ, కో ఆప్షన్ సభ్యులు రఘునందన్ చారి, బడంగ్ పేట్ మునిసిపల్ ఎక్స్ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహా రెడ్డి, బాలాపూర్ పీస్ ఎస్ హెచ్ ఓ భాస్కర్, నాయుకులు కోలన్ లక్ష్మ రెడ్డి, ప్రజాప్రతినిధులు, బాలాపూర్ యువ క్రీడాకారులు, విన్నర్ బుల్స్ టీమ్ సభ్యులు, రన్నర్ తండర్స్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఫిట్నెస్ స్టేషన్ జిమ్ ను ప్రారంభించిన మంత్రి



బాలపూర్,ఏప్రిల్ 18, ప్రజాపాలన ప్రతినిధి:భావి తరాల భవిష్యత్తులో యువతకు శారీరక శ్రమ నిత్యజీవితంలో ఎల్లవేళలా ఉపయోగపడుతుందని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. బడంగ్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24 డివిజన్ లో అల్మాస్ గూడ పెట్రోల్ పంప్ ఎదురగా నూతనంగా ఏర్పాటు చేసిన "శ్రీ " ఫిట్నెస్ స్టేషన్ అండ్ జిమ్ ను తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి. సబితా ఇంద్రా రెడ్డి, కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహ రెడ్డి గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.......యువతకు శరీరక శ్రమ నిత్య జీవితంలో ఉపయోగపడుతుందిని అన్నారు. అలాగే జిమ్ యాజమాన్యంకు డి. సతీష్ గారికి అభినందనలు తెలిపారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన పటిష్టతకు వ్యూహం యువతకు ఆదర్శంగా ఈ శ్రీ ఫిట్నేస్ స్టేషన్ నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కార్పొరేటర్లు ఏనుగు రామ్ రెడ్డి, రామిడి రామ్ రెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి, ముత్యాల లలిత కృష్ణ, నాయకులు టిఆర్ఎస్ మీర్ పేట్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కామేష్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# బోయపాటికి స్టార్స్ మొహం చాటేస్తున్నారా?



యాక్షన్ చిత్రాలకు బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచిన బోయపాటి శ్రీను గత చిత్రం వినయ విధేయ రామతో మొత్తం క్రేజ్ ను పోగొట్టుకున్నాడు. ఆయనతో సినిమా అంటేనే బాబోయ్ అన్నట్లుగా స్టార్ హీరోలును ఆలోచనల్లో పడ్డారట. ప్రస్తుతం బాలకృష్ణతో 'అఖండ' సినిమాను చేస్తున్న బోయపాటి ఆ తర్వాత చేయబోతున్న సినిమా పట్ల రకరకాలుగా వార్తలు వస్తున్నాయి. అల్లు అర్జున్ ఇటీవల బోయపాటి కథ విని ఓకే చెప్పాడని కొందరు.. ఎన్టీఆర్ తో కూడా బోయపాటి సినిమా ఛాన్స్ ఉందని కొందరు రవితేజ తో బోయపాటి సినిమా చేయబోతున్నాడు అంటూ లేదు చిరంజీవితో సినిమా అంటూ మరి కొందరు సోషల్ మీడియాలో రకరకాలుగా ప్రచారం చేస్తున్నారు. కాని అసలు విషయం ఏంటీ అంటే బోయపాటి అఖండ సినిమా తర్వాత నందమూరి కళ్యాణ్ రామ్ తో సినిమా చేయబోతున్నాడట. లాక్ డౌన్ సమయంలో వీరిద్దరి మద్య కథా చర్చలు జరిగినట్లుగా సమాచారం అందుతోంది. ప్రముఖ నిర్మాత ఈ సినిమాను నిర్మించేందుకు ఇప్పటికే దర్శకుడు బోయపాటికి మరియు హీరో కళ్యాణ్ రామ్ కు కూడా అడ్వాన్స్ లు ఇచ్చినట్లుగా తెలుస్తోంది. కళ్యాణ్ రామ్ కెరీర్ లో చాలా ఒడిదొడుకులు ఎదుర్కొంటూ ఉన్నాడు. ఆయన సక్సెస్ కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్నాడు. దాంతో తమ్ముడు ఎన్టీఆర్ ఈ కాంబినేషన్ ను సెట్ చేసి ఉంటాడు అంటూ వార్తలు వస్తున్నాయి. మరో వైపు బోయపాటి కి స్టార్ హీరోలు అంతా కూడా మొహం చాటేస్తే అప్పుడు ఈ సినిమా ను చేసేందుకు బోయపాటి కమిట్ అయ్యాడేమో అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. యాక్షన్ చిత్రాలకు పెట్టింది పేరైన బోయపాటి వినయ విధేయ రామ సినిమాతో పోయిన పేరును అఖండ సినిమాతో దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. అఖండ సినిమా తో బాలయ్యకు ఫుల్ పవర్ ప్యాన్ ప్రాజెక్ట్ ను ఇవ్వడం ఖాయంగా కనిపిస్తుంది. ఇటీవల విడుదలైన టీజర్ మరియు అంతకు ముందు వచ్చిన చిన్న వీడియో బిట్ సినిమా లో బాలయ్యను బోయపాటి ఎంత పవర్ ఫుల్ గా చూపించబోతున్నాడో అర్థం చేసుకోవచ్చు. కనుక ఖచ్చితంగా సినిమా మరో లెవల్ లో ఉంటుందని అంటున్నారు. అఖండ విజయాన్ని సాధించి కళ్యాణ్ రామ్ తో చేయబోతున్న సినిమా కనుక సక్సెస్ అయితే బోయపాటి వెనుక మళ్లీ స్టార్ హీరోలు క్యూ కట్టినా ఆశ్చర్యం లేదని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## బన్నీ అసలు సిసలు పాన్ ఇండియా మూవీ అదేనట!



అల వైకుంఠపురంలో చిత్రంతో ఇండస్ట్రీ హిట్ ను దక్కించుకున్న బన్నీ ప్రస్తుతం పుష్ప సినిమాతో పాన్ ఇండియా రేంజ్ లో సక్సెస్ ను దక్కించుకునేందుకు సిద్దం అవుతున్నాడు. సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న పుష్ప సినిమా ఎర్ర చందనం స్మగ్లింగ్ కథ నేపథ్యంలో రూపొందుతున్న విషయం తెల్సిందే. సినిమా షూటింగ్ సగానికి పైగా పూర్తి అయ్యింది. పుష్ప కు పాన్ ఇండియా టచ్ ఇచ్చేందుకు గాను పలు భాషలకు చెందిన స్టార్స్ ను ఈ సినిమాలో నటింపజేస్తున్నారు. బన్నీ గత చిత్రాలు ఉత్తరాదిన యూట్యూబ్ మరియు శాటిలైట్ ద్వారా ఆకట్టుకున్నాయి. కనుక పుష్ప సినిమా కూడా పాన్ ఇండియా మూవీగా మెప్పిస్తుందనే నమ్మకంతో ఉన్నారు. పుష్ప సినిమాను మొదట పాన్ ఇండియా సినిమాగా అనుకోలేదట. కాని అల వైకుంఠపురంలో సినిమా సూపర్ హిట్ అవ్వడంతో పాటు ఈమద్య కాలంలో మన సినిమాలకు ఇతర భాషల్లో దక్కుతున్న ఆధరణ కారణంగా పుష్ప కు పాన్ ఇండియా మెరుగులు దిద్దుతున్నారు. అయితే కథ విషయంలో మాత్రం కాస్త అనుమానం వ్యక్తం అవుతోందని అంటున్నారు. ఈ సబ్జెక్ట్ యూనివర్శిల్ సబ్జెక్ట్ కాకపోవచ్చు అంటున్నారు. పుష్ప కథ ఎలా ఉన్నా టేకింగ్ బాగుంటే పాన్ ఇండియా రేంజ్ మూవీ అవుతుందని కొందరు నమ్ముతున్నారు. పుష్ప తర్వాత బన్నీ అసలు సిసలు పాన్ ఇండియా మూవీని చేస్తాడంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. పుష్ప సినిమా తర్వాత కొరటాల శివ దర్శకత్వంలో సినిమా చేయాల్సి ఉన్నా కూడా అది వచ్చే ఏడాదికి వాయిదా పడింది. దాంతో బన్నీ గత కొన్నాళ్లుగా వాయిదా వేస్తూ వస్తున్న ఐకాన్ ను మొదలు పెట్టే అవకాశం ఉందంటున్నారు. ఐకాన్ సినిమా ను దిల్ రాజు నిర్మిస్తుండగా వకీల్ సాబ్ దర్శకుడు వేణు శ్రీరామ్ దర్శకత్వం వహించబోతున్నాడు. ఇప్పటికే ఈ సినిమా కథ కు బన్నీ ఓకే చెప్పాడు కాని కొన్ని కారణాల వల్ల వాయిదాలు వేస్తూ వచ్చాడు. ఎట్టకేలకు సినిమా పట్టాలెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇది యూనివర్శిల్ సబ్జెట్ కావడంతో పాటు పాన్ ఇండియా మూవీ గా మొదటి నుండే పక్కా ప్లానింగ్ తో ముందుకు సాగుతున్నారట. కనుక పుష్ప సినిమా ఎలా ఉన్నా ఐకాన్ తో బన్నీ ఖచ్చితంగా పాన్ ఇండియా స్టార్ గా పేరు దక్కించుకోవడం ఖాయం అంటున్నారు.

# తనకి తానే మేకప్ మెన్ గా మారిన స్టార్ నటుడు.!



ఇప్పుడు మళ్ళీ కరోనా వల్ల పరిస్థితులు ఒక్కసారిగా మారిపోతూ వస్తున్నాయి. ఒకరికి సోకితే మళ్ళీ ఇంకొకరిని ముట్టుకోడానికి లేని దారుణ పరిస్థితులు గత ఏడాది చూసాం. మరి ఈసారి కూడా అంతే స్థాయిలో మళ్ళీ కోవిడ్ వ్యాప్తి చెందుతుంది. ముఖ్యంగా మన టాలీవుడ్ లో ప్రభావం పెరుగుతూ వస్తుండగా జగ్గూభాయ్.. అదే సీనియర్ స్టార్ నటుడు జగ్గు భాయ్ ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టారు. కరోనాకి థాంక్స్ చెబుతూ దాన్ని మూలాన తనకి తానే మేకప్ మెన్ మారి తనకి మేకప్ వేసుకుంటున్నాని ఓ ఫొటోతో షేర్ చేశారు. అయితే ఒకప్పుడు ఫ్యామిలీ హీరోగా అలరించిన జగ్గూ భాయ్ తర్వాత గ్యాప్ ఇచ్చి విలన్ గా ఇప్పుడు తన సెకండ్ ఇన్నింగ్స్ లో మరింత స్ట్రాంగ్ గా నిలిచిన సంగతి మనం చూస్తూనే ఉన్నాము. ఇప్పుడు జగపతి బాబు పలు ఆసక్తికర ప్రాజెక్ట్ లలో నటిస్తున్నారు.

# కలర్ ఫుల్ వేడుకలో బిగ్ బి.. నాగ్.. రెజీనా



టాలీవుడ్ కింగ్ నాగార్జున మరియు బాలీవుడ్ మెగాస్టార్ అమితాబచ్చన్ లు కళ్యాణ్ జ్యువెలర్స్ కు పర్మినెంట్ బ్రాండ్ అంబాసిడర్స్ అనే విషయం తెల్సిందే. వీరిద్దరు కలిసి ఇప్పటికే పలు సార్లు కళ్యాణ్ జ్యువెలర్స్ కోసం కమర్షియల్ యాడ్ లో నటించడం జరిగింది. తాజాగా మరోసారి కళ్యాణ్ వారి యాడ్ కోసం కలిసి నటించారు. ఈసారి యాడ్ చాలా కలర్ ఫుల్ గా ఉంది. ఒక పెళ్లి వేడుక ను యాడ్ కోసం క్రియేట్ చేయడం జరిగింది. భారీ బడ్జెట్ సినిమాలో పెళ్లి వేడుక ఎంత రిచ్ గా ఉంటుందో బిగ్ షాట్స్ పెళ్లి వేడుక ఎలా ఉంటుందో అలా ఈ యాడ్ కోసం పెళ్లి వేడుకను నిర్వహించారు. అద్భుతమైన కలర్ ఫుల్ సెట్ లో ఈ యాడ్ ను షూట్ చేయడం జరిగింది. నాగార్జున కు చెల్లిగా రెజీనా కనిపించింది. అమితాబచ్చన్.. జయబాధురి ల తనయుడతో రెజీనా పెళ్లిగా యాడ్ లో చూపించారు. యాడ్ లో కళ్యాణ్ జ్యువెలర్స్ మెరిసింది. పెళ్లి చేసి అత్తవారింటికి పంపినా కూడా కళ్యాణ్ వారి జ్యువెలర్స్ పెట్టుకుంటే ఆనందంగా జీవితం మారుతుంది అంటూ ఈ యాడ్ లో చూపించే ప్రయత్నం చేశారు. యాడ్ కాన్సెప్ట్ ను పక్కన పెడితే చాలా కలర్ ఫుల్ గా యాడ్ ను చిత్రీకరించారు. ఇక ఈ యాడ్ కు గాను శంకర్ మహదేవన్ సంగీతాన్ని అందించాడు. శ్వేత మోహన్ తో కలిసి శంకర్ మహదేవన్ ఈ యాడ్ కోసం గొంతు విప్పాడు. కలర్ ఫుల్ అండ్ హార్ట్ టచ్చింగ్ గా ఉన్న ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నాగార్జున మరియు రెజీనాలు షేర్ చేశారు. కళ్యాణ్ జ్యువెలర్స్ యాడ్ కోసం కలిసి నటిస్తున్న నాగార్జున మరియు అమితాబచ్చన్ లు సినిమాలో ఎప్పుడు కలిసి నటిస్తారా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వీరిద్దరి కాంబో బ్రహ్మాస్త్ర సినిమా తో రాబోతుంది. కరోనా కారనంగా ఆలస్యం అవుతున్న బ్రహ్మాస్త్ర మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలున్నాయి.


# ఆ డైరెక్టర్ రూటే సెపరేటు..!



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్లలో డేషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ ఒకరు. స్టార్ హీరోలందరితో వర్క్ చేసిన పూరీ ఎన్నో బ్లాక్ బస్టర్స్ సూపర్ హిట్స్ అందించారు. అయితే ఆ మధ్య సరైన హిట్ లేక రేసులో కాస్త వెనుకబడిపోయినప్పటికీ.. 'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో మళ్ళీ సక్సెస్ ట్రాక్ లోకి వచ్చాడు. అయితే తన తోటి దర్శకులందరూ స్టార్ హీరోలతో వరుసగా సినిమాలు చేస్తూ పోతుంటే.. పూరీ మాత్రం స్టార్ హీరోలను రెడీ చేసే పనిలో ఉన్నాడు. ఇస్మార్ట్ విజయంతో టాలీవుడ్ స్టార్ హీరోలతో సినిమా కోసం వెయిట్ చేయకుండా.. యువ హీరో విజయ్ దేవరకొండతో మూవీ అనౌన్స్ చేసాడు పూరీ. పూరీ జగన్నాథ్ – సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ కాంబినేషన్లో తెరకెక్కుతున్న 'లైగర్' మూవీ ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. 'సాలా క్రాస్ బ్రీడ్' అనే ట్యాగ్ లైన్ తో మార్షల్ ఆర్ట్స్ నేపథ్యంలో ఈ చిత్రాన్ని హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే ముంబైలో ప్రత్యేకంగా వేసిన సెట్ లో భారీ షెడ్యూల్ కంప్లీట్ చేశారు. పాన్ ఇండియా స్థాయిలో తెలుగు హిందీ తమిళ మలయాళ కన్నడ భాషల్లో రూపొందిస్తున్నారు. ఇది పూరీ కి ఫస్ట్ పాన్ ఇండియా ప్రాజెక్ట్. తన తోటి అగ్ర దర్శకులందరూ స్టార్ హీరోలతో పాన్ ఇండియా సినిమాలు చేస్తుంటే.. పూరీ మాత్రం పాన్ ఇండియా కోసం విజయ్ ని ఎంచుకున్నాడు. 'లైగర్' సినిమాతో విజయ్ దేవరకొండ మార్కెట్ ని పెంచడంతో పాటుగా పూరీ సత్తా ఏంటో ప్రూవ్ చేసుకుంటాడేమో చూడాలి.

## "ఆదిపురుష్" ట్రీట్ పై డౌట్స్..?

ప్రస్తుతం పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న పలు భారీ బడ్జెట్ పాన్ ఇండియన్ చిత్రాల్లో బాలీవుడ్ స్టార్ దర్శకుడు ఓంరౌత్ తెరకెక్కిస్తున్న భారీ ఇతిహాస చిత్రం "ఆదిపురుష్" కూడా ఒకటి. రామాయణం ఆధారంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్ రామునిగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కృతి సనన్ సీత పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంపై కూడా ఎనలేని అంచనాలు ఉన్నాయి. మరి ఇదిలా ఉండగా ఈ చిత్రానికి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఈ రామనవమి రోజున వస్తుంది అని టాక్ వినిపించిన సంగతి తెలిసిందే. దాదాపు అయితే ప్రభాస్ ఫస్ట్ లుక్ కానీ మరే ఇతర పోస్టర్ వస్తుంది అని గాసిప్స్ వినిపించాయి. కానీ ఇప్పుడు పరిస్థితులు మళ్ళీ ఒక్కసారిగా మారిపోతుండడంతో ఆ స్పెషల్ ట్రీట్ ఉంటుందా లేదా అన్న డౌట్స్ మొదలయ్యాయి. మరి దీనికి సంబంధించి ఏం జరగనుందో చూడాలి. ఇక ఈ భారీ చిత్రంలో బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్ రావణ పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే.






## అల్లుడి రేంజుకు తగ్గ రేంజ్ రోవర్ నే కానుకిచ్చిన నాగబాబు

మెగా ప్రిన్సెస్ నిహారిక.. ఐజీ కుమారుడు సాఫ్ట్ వేర్ ఇంజినీర్ అయిన చైతన్యను పెళ్లాడిన సంగతి తెలిసిందే. ఈ జంట పెళ్లి వేడుకలు మెగా సెలబ్రేషన్స్ కి సంబంధించిన విజువల్స్ ఫోటోలు అంతర్జాలంలో వైరల్ అయ్యాయి. తన కుమార్తె మెచ్చిన వరుడిని వెతికినందుకు నాగబాబు ఎంతో సంతోషంగా ఉన్నారు. నిహారిక-చైతన్య దంపతుల రొమాంటిక్ లవ్ లైఫ్ కి సంబంధించిన ఫోటోలు ఇన్ స్టా వేదికగా వైరల్ అవుతున్న సంగతి తెలిసినదే. ఇక అల్లుడికి ఉగాది కానుక అందింది. అయితే కానుక కాస్త ఆలస్యంగా అందింది. అల్లుడికి ప్రేమపూర్వకంగా నాగబాబు అదిరిపోయే రేంజ్ రోవర్ కార్ ని కానుకగా ఇచ్చారు. తన అధికారిక యూట్యూబ్ ఛానెల్ లో నాగబాబు స్వయంగా కారును చైతన్య- నిహారికా జంటకు డెలివరీ చేస్తున్న వీడియోను పోస్ట్ చేశారు. ఉగాదికి కానుకివ్వాలనుకున్నాను కానీ ఆలస్యమైంది అని నాగబాబు తెలిపారు. హైదరాబాద్ షేక్ పేటలోని ల్యాండ్ రోవర్ షోరూమ్ కి నాగ బాబు చేరుకున్నట్లు విజువల్స్ చెబుతున్నాయి. కారును తనిఖీ చేసిన తరువాత నాగబాబు అవసరమైన పత్రాలపై సంతకం చేసి కారు గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న చైతన్య నివాసానికి పంపించారు. నాగ బాబు అతని భార్య ఇచ్చిన బహుమతిని అందుకుని ఆ కొత్త జంట కొత్త కారులో చిల్ చేస్తారు. తెలుపు రంగు రేంజు రోవర్ ఖరీదు కూడా ఆ రేంజులోనే ఉంది. ఐదు సీట్ల ఎస్.యూ.వీ ఎక్స్‌షోరూమ్ ధర 64.44 లక్షలు. ఇకపై మెగా ప్రిన్సెస్ ని అల్లుడు ఇదే కార్ లో షికార్ తిప్పుతారన్నమాట.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com